# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్

RNI No:APBIL/2013/50718








ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక 18, | పేజీలు -12 | సోమవారం - 17 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## ఎన్డీయే గెలుపుపై పీకే సంచలన ఆరోపణలు



పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో నితీష్ కుమార్ సర్కార్‌పై జన్ సూరజ్ పార్టీ సంచలన ఆరోపణలు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహిళలకు రూ.10,000 నగదు బదిలీ చేయడానికి ప్రపంచ బ్యాంకు నిధులను దారి మళ్లించారని అన్నారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలి

అమరావతి : భారత రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్ల విజయవంతంగా పూర్తయ్యాయని,ఈ కాలంలో అనేక



సవరణలు, రిజర్వేషన్లను రాజ్యాంగం అవకాశం కల్పించిందిందని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లోనూ చట్టం చేశారని, ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలనేది తన అభిప్రాయమని పేర్కొన్నారు.

## మరో అల్ప పీడనం...

### ఏపీలో నేడు రేపు పలు జిల్లాల్లో భారీ వర్షాలు



- దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలకు హెచ్చరిక
- తిరుపతి, నెల్లూరు జిల్లాలకు భారీ వర్ష సూచన
- తీరం వెంబడి గంటకు 55 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం



## రాష్ట్రంలో పత్తి కొనుగోలు సంక్షోభంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని పత్తి రైతులు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి దిక్కులేని పరిస్థితి నెలకొనడంపై కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ సంక్షోభానికి ప్రధాన కారణం కేంద్రంలోని

## పవన్ కల్యాణ్ వల్ల ఇతర మతాల్లోకి వెళ్లిన హిందువుల్లో ఆలోచన మొదలైంది

- హిందువులు ఓటు బ్యాంకుగా మారాలని బండి సంజయ్ పిలుపు
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంపై కీలక వ్యాఖ్యలు
- మతం మారిన వారు తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని విజ్ఞప్తి



వివరాలు 2లో..

హైదరాబాద్: రాష్ట్రంలోని హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి ఓటు బ్యాంకుగా మారాలని కేంద్రమంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం తర్వాత హిందువుల్లో కసి పెరిగిందని, ఇకనైనా మేల్కొని ఐక్యత చాటాలని ఆయన అన్నారు. కూకట్‌పల్లిలో నిర్వహించిన కాపు కులస్తుల కార్తిక వన భోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ముస్లింలకు కొమ్ముకాసే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు.

# తెరుచుకున్న శబరిమల..

# భక్తులకు సూచనలివే..!

- ఎక్కడికక్కడ వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిన సర్కారు
- తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో సూచికలు
- శ్వాస ఇబ్బందులు ఎదురయ్యే భక్తుల కోసం ఆక్సిజన్ కేంద్రాలు
- పథనంతిట్ట జనరల్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ కార్డియాలజీ ట్రీట్ మెంట్
- పరిసర ఆసుపత్రుల్లో డీఫిబ్రిలేటర్లు, వెంటిలేటర్లు, కార్డియాక్ మానిటర్ల ఏర్పాటు
- నీలక్కల్ బేస్ వద్ద పూర్తిస్థాయి ల్యాబ్‌లను ఏర్పాటు చేసిన అధికారులు
- శబరిమల చరిత్రలోనే తొలిసారి పంపాబేస్, సన్నిధానం వద్ద ఆపరేషన్ థియేటర్లు
- పందలం, అడూర్, వడసేరిక్కర, పథనంతిట్టల్లోనూ వైద్య సేవలు
- తక్షణం వైద్య సాయం కోసం ఎమర్జెన్సీ నంబరు 04735-203232





పథనంతిట్ట: శబరిమలలో కొలువైన హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామి సన్నిధానం ఈరోజు (నవంబరు 16) సాయంత్రం 5 గంటలకు తెరుచుకుంది. మేల్‌శాంతిగా ఎంపికైన ప్రసాద్ నంబూద్రి శనివారం ఉదయం పంపా బేస్ వద్ద ఇరుముడి కట్టుకుని, ఆదివారం సాయంత్రానికి సన్నిధానం చేరుకున్నారు. పద్దెనిమిది మెట్లను అధిరోహించిన తర్వాత ఆయన శబరిమల సన్నిధానం ద్వారాలకు హారతి ఇచ్చి, ఆలయం తలుపులను తెరిచారు. ఆ వెంటనే.. 'స్వామియే.. శరణం అయ్యప్ప' అనే భక్తుల శరణుఘోషలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. మండల పూజ సీజన్‌లో శబరిమలకు వచ్చే భక్తుల కోసం కేరళ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు మౌలిక సదుపాయాలను కల్పించింది. అదేవిధంగా కేరళ వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. వైద్య కళాశాల ప్రొఫెసర్లు మొదలు.. పీజీ విద్యార్థులను రంగంలోకి దింపి..

## తిరుమల శ్రీవారి సేవల ఫిబ్రవరి కోటా...

- ★ 2026 ఫిబ్రవరి నెలకు సంబంధించిన శ్రీవారి దర్శన, సేవల కోటాను ప్రకటించిన టీటీడీ
- ★ నవంబర్ 18న ఆర్జిత సేవల ఎలక్ట్రానిక్ డిప్ నమోదు ప్రక్రియ ప్రారంభం
- ★ నవంబర్ 21న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, వర్చువల్ సేవల టికెట్ల విడుదల





## 21న హైదరాబాద్‌లో పర్యటించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## రాజస్థాన్ సీఎస్‌గా తెలుగు అధికారి ఓరుగంటి శ్రీనివాస్



- ఓరుగంటి శ్రీనివాస్ 1989 రాజస్థాన్ క్యాడర్ బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి
- అరకులోయలో జన్మించి, ఉస్మానియాలో ఇంజినీరింగ్ పూర్తిన శ్రీనివాస్
- ఇటీవల చంద్రబాబు పాలనపై ప్రశంసలతో వార్తల్లోకి వచ్చిన వైనం

ఢిల్లీ: రాజస్థాన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా తెలుగు ఐఏఎస్ అధికారి ఓరుగంటి శ్రీనివాస్ నియమితులయ్యారు. 1989 రాజస్థాన్ క్యాడర్‌కు చెందిన ఆయన నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వంలో పరిపాలన సంస్కరణల విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయనను, రాజస్థాన్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం తిరిగి

## కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం.. కొత్తవలసలో థీమ్ సిటీ



- విశాఖ అభివృద్ధిపై మంత్రి నారాయణ సమీక్ష
- వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సూచన
- జూన్ నెలాఖరులోగా టిడ్కో ఇళ్ల పంపిణీ పూర్తి చేస్తామని వెల్లడి

# సామాజిక మాధ్యమాలలో వ్యక్తిత్వ హననం దురదృష్టకరం



అమరావతి: భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనదని, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఒక సాధారణ వ్యక్తి మన దేశానికి ప్రధానమంత్రి కాగలిగారంటే, అది మన రాజ్యాంగం కల్పించిన వెసులుబాటు వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళగిరిలో ఏపీ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. 'ప్రజాస్వామ్యం గాడి తప్పినప్పుడు న్యాయ వ్యవస్థే దానిని సరిదిద్దుతోంది. మీడియా రంగంలో ఇటీవల చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. సోషల్ మీడియాలో అందరూ రచయితలే, అందరూ సంపాదకులే. అయితే, సామాజిక మాధ్యమాలను వ్యక్తిత్వ హననానికి ఉపయోగించడం దురదృష్టకరం. ఆర్థిక సంస్కరణలు దేశ దిశనే మార్చేశాయి. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న మనం ఇప్పుడు నాలుగో స్థానానికి చేరుకున్నాం. వచ్చే ఏడాది మూడో స్థానానికి, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది లక్ష్యం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

- అంబేద్కర్ అత్యున్నత రాజ్యాంగం రూపొందించారని వెల్లడి
- మంగళగిరి ఏపీ హైకోర్టు న్యాయవాదుల కార్యక్రమంలో సీఎం ప్రసంగం
- ఆర్థిక సంస్కరణలు దేశ దిశనే మార్చేశాయన్న ముఖ్యమంత్రి

## ఏపీ అభివృద్ధి అంతా డొల్ల... చంద్రబాబు విజన్ ఇదేనా?



- ఏపీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై వైసీపీ అధినేత జగన్ విమర్శ
- పెరుగుతున్న అప్పులు, పడిపోతున్న మూలధన వ్యయంపై ఆందోళన
- రెండంకెల అభివృద్ధి అబద్ధం, పన్నుల వసూళ్లు నిరాశాజనకం అన్న జగన్
- జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కేవలం 2.85 శాతం పెరిగాయని వెల్లడి

## పవన్ పేషీలో సురేష్ అనే వ్యక్తి ఎవరూ లేరు... వైసీపీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: జనసేన



- ★ పవన్ పేషీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని జనసేన ఆగ్రహం
- ★ వైసీపీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం
- ★ పేషీలో సురేష్ అనే వ్యక్తి లేరని స్పష్టం చేసిన పార్టీ
- ★ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఈ దుష్ప్రచారం అని ఆరోపణ

## ఎన్డీయే గెలుపుపై పీకే సంచలన ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ బ్యాంకు నిధులను దారి మళ్లించారని అన్నారు. తర్వాత జీవిక ముగిసిన ఎన్నికలను ప్రభావితం చేశారని విమర్శలు గుప్పించారు. జన్ సూరజ్ పార్టీ నేతలు తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'అసెంబ్లీ ఎన్నికలకు ముందు నితీశ్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసింది. మహిళలకు రూ.10,000 నగదు బదిలీ చేయడానికి ప్రపంచ బ్యాంకు నిధులను దారి మళ్లించింది. ప్రపంచ బ్యాంకు నుండి వేరే ప్రాజెక్టు కోసం వచ్చిన రూ. 21,000 కోట్ల నుండి ఈ డబ్బును మహిళలు ఇచ్చారు. ఎన్నికల కోసం 14,000 కోట్లు తీసి రాష్ట్రంలోని 1.25 కోట్ల మహిళలకు పంపిణీ చేశారు. ఇతర అవసరాలకు మరింత డబ్బును ఖర్చు చేశారు. ఇప్పటి వరకు రూ.40 వేల కోట్లను ఎన్డీయే ప్రభుత్వం వెదజల్లిందన్నారు. దీనిపై మా దగ్గర సమాచారం ఉంది. ప్రజా ధనాన్ని ఉపయోగించి ప్రజల ఓట్లను కొనుగోలు చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలి' అని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా.. ఎన్నికలకు ముందు నితీశ్ కుమార్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద 1.25 కోట్ల మంది మహిళా ఓటర్ల ఖాతాలకు రూ.10,000 బదిలీ చేసింది. ఈ పథకమే బీహార్ ఎన్డీయే తిరిగి అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించింది అని పలు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు.. అంతకుముందు, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఖాతా తెరవలేకపోయిన ప్రశాంత్ కిషోర్.. ఎన్డీయే గెలుపుపై తనదైన విశ్లేషణ చేశారు. ఆర్జేడీ సారథ్యంలోని మహాగఠ్‌బంధన్ అధికారంలోకి వస్తే జంగిల్ రాజ్ మళ్లీ వస్తుందనే భయంతో తమ పార్టీ ఓటర్లు కొందరు ఎన్డీయే పక్షాల అభ్యర్థులకు ఓటు వేశారని వివరించారు. పోలింగ్‌కు ఒక రోజు ముందు ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనతో సీమాంచల్ ప్రాంతంలోని ఓట్లన్నీ ఒకే పక్షానికి గంపగుత్తగా పడ్డాయని ఆ పార్టీ నేత ఉదయ్ సింగ్ చెప్పారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ ఉండాలి

మొదటి పేజీ తరువాయి

సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ ఉండాలనేది తన అభిప్రాయమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన సభలో ' ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్' అనే అంశంపై ప్రసంగించారు జస్టిస్ గవాయ్ మాట్లాడారు. రాజ్యాంగం గొప్పదనం గురించి మాట్లాడే అవకాశం తనకు రావడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. మహిళలపై అసమానత రూపుమాపేందుకు జ్యోతి రావ్ పూలే ఎంతో కృషి చేశారని, పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళలకు సమానత్వం ఉండాలనేది సుప్రీంకోర్టు విధానం. న్యాయ రంగంలో మహిళలు రాణిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని మనకిచ్చారని అన్నారు. ఓ ఛాయ్ వాలా మోదీ దేశానికి ప్రధాని కాగలిగారని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో నిపుణులను అందించే సత్తా భారత్‌కు వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగిందని తెలిపారు. వృద్ధిలో పాటు సరిదిద్ద న్యాయవ్యవస్థ కీలక బాధ్యత వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మరో అల్ప పీడనం...

### ఏపీలో నేడు రేపు పలు జిల్లాల్లో భారీ వర్షాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలో రాబోయే రెండు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ వర్షాలు కురవనున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఈ అల్పపీడన ప్రభావంతో ప్రధానంగా దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోనూ భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. కొన్నిచోట్ల ఉష్ణోగ్రతలు 6 డిగ్రీల కనిష్ఠ స్థాయికి పడిపోతుండగా, మరికొన్ని చోట్ల 35 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ విభిన్న వాతావరణ పరిస్థితుల మధ్య ఇప్పుడు వర్ష సూచన రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## పవన్ కళ్యాణ్ వల్ల ఇతర మతాల్లోకి వెళ్లిన హిందువుల్లో ఆలోచన మొదలైంది

మొదటి పేజీ తరువాయి

జూబ్లీహిల్స్‌లో ముస్లింలకు కొమ్ముకాసే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మతం మార్చుకోవడం అంటే దేవుళ్లను మోసం చేయడమేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇతర మతాల్లోకి వెళ్లిన వారంతా 'ఘర్ వాపసీ' ద్వారా తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని కోరారు. అలా తిరిగి వచ్చేవారి కోసం హిందూ ధర్మ రక్షణ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. హిందువుగా పుట్టడం గర్వకారణమని, హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని బండి సంజయ్ తెలిపారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేస్తున్న ప్రచారం వల్ల ఇతర మతాల్లో చేరిన హిందువుల్లో పునరాలోచన మొదలైందన్నారు. మోసపోయి ఇతర మతాల్లోకి వెళ్లిన వారిని ఆదుకునే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. కులాలు తమ సామాజికవర్గ సంక్షేమం కోసం పనిచేస్తూనే, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. హిందూ సనాతన ధర్మ రక్షణే తన జీవిత లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## 21న హైదరాబాద్‌లో పర్యటించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



హైదరాబాద్ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 21న హైదరాబాద్ నగరంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో పోలీసులు భద్రతా చర్యలపై నిమగ్నమయ్యారు. ఇక 21న మధ్యాహ్నం 1.10 గంటలకు బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు ద్రౌపది ముర్ము చేరుకుంటారు. మ. 1.30 గంటలకు రాజ్‌భవన్‌కు చేరుకుని, అక్కడే లంచ్ చేయనున్నారు. మధ్యాహ్నం 3.25 గంటల వరకు రాజ్‌భవన్‌లోనే రాష్ట్రపతి విశ్రాంతి తీసుకోనున్నారు. మ. 3.50 గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం చేరుకుంటారు. సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు భారతీయ కళా మహోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం 6:15 గంటలకు తిరిగి రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. ఆ రోజు రాత్రికి రాజ్‌భవన్‌లోనే ద్రౌపది ముర్ము బస చేయనున్నారు. 22వ తేదీ ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పుట్టపర్తికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బయలుదేరనున్నారు.

## రాజస్థాన్ సీఎస్‌గా తెలుగు అధికారి ఓరుగంటి శ్రీనివాస్

మొదటి పేజీ తరువాయి




ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వంలో పరిపాలన సంస్కరణల విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయనను, రాజస్థాన్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం తిరిగి సొంత క్యాడర్‌కు పంపింది. ఢిల్లీ నుంచి రిలీవ్ అయిన మరుసటి రోజే ఆయనకు సీఎస్‌గా కీలక బాధ్యతలు అప్పగించడం గమనార్హం. రేపు ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. 2026 సెప్టెంబరు వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఓరుగంటి శ్రీనివాస్‌కు తెలుగు రాష్ట్రాలతో విడదీయరాని బంధం ఉంది. ఆయన 1966 సెప్టెంబరు 1న అరకు లోయలో జన్మించారు. ఆయన తండ్రి జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమంలో చీఫ్ ఎంటమాలజిస్ట్‌గా పనిచేసేవారు. అరకు, తెలంగాణలోని దుమ్ముగూడెంలో పెరిగిన శ్రీనివాస్, భద్రాచలం పంచాయతీ స్కూల్‌లో చదివారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కెమికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్, ఎంటెక్ పూర్తిచేశాక ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో ఆయన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై చేసిన ప్రశంసలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. "90వ దశకం నుంచి మీరు స్మార్ట్ గవర్నెన్స్‌కు ఇచ్చిన ప్రాధాన్యం కోట్ల మందికి ప్రయోజనం చేకూర్చింది. నేను అండర్ సెక్రటరీగా చేరినప్పుడు మీరు సీఎంగా ఉన్నారు, ఇప్పుడు 37 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకోబోతున్న తరుణంలోనూ మీరే సీఎంగా ఉన్నారు. దేశానికి మీరు చేసిన సేవలకు మా సెల్యూట్ స్వీకరించండి" అని చంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. శ్రీనివాస్ జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కూడా. ఆయన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు మనవరాలిని వివాహం చేసుకున్నారు. అరకు గిరిజనులతో తనకున్న జ్ఞాపకాలను 'టువర్డ్స్ ఏ న్యూ ఇండియా' పుస్తకంలో ఆయన ప్రస్తావించారు.

# రాష్ట్రంలో పత్తి కొనుగోలు సంక్షోభంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి



ఈ సంక్షోభానికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ మరియు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల ఉమ్మడి నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం పత్తి రైతులకు శాపంగా మారిందని ఆయన పేర్కొన్నారు. దాదాపు 50 లక్షల ఎకరాల పత్తి పంట పండించిన రైతన్నలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉంటే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రభుత్వాలు మొద్దు నిద్రలో ఉన్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు ఎంపీలు ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా చొరవ చూపించి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో చర్చించి రాష్ట్ర రైతన్నల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. అడ్డగోలు నిబంధనలతో, కుంటి సాకులతో కొనుగోలు ఆపివేసిన సీసీఐ వైఖరిని కేటీఆర్ తీవ్రంగా ఎండగట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వలన రైతన్నకు కనీస మద్దతు ధర కూడా దొరకడం లేదని, తీవ్రమైన వర్షాల వలన ఇప్పటికే పంట నష్టం వలన ఇబ్బందులు పడుతున్న రైతన్నలు మిగిలిన పంటను కూడా అమ్ముకోలేక నష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దాదాపు 50 లక్షల ఎకరాల్లో పత్తి పండిస్తున్న రైతన్నలను పట్టించుకోకుండా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టారు. పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 60 సార్లు ఢిల్లీకి వెళ్లినా, రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ మరియు కాంగ్రెస్ ఎంపీలు ఎవరూ కూడా తెలంగాణ పత్తి రైతుల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలోని లక్షల మంది రైతన్నలు తమ పత్తిని కొనుగోలు చేసే దిక్కులేక ఆందోళన చేస్తున్న రేవంత్ రెడ్డి ఇప్పటివరకు కనీసం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. ప్రస్తుతం పత్తికి క్వింటాల్‌కు రూ. 8,110 కనీస మద్దతు ధర (%మీశ్రా%) ఉన్నప్పటికీ, బహిరంగ మార్కెట్‌లో రైతులు కేవలం రూ. 6,000 నుండి రూ. 7,000 రూపాయలు మాత్రమే రైతులకు దక్కడం అత్యంత కష్టంగా మారిందన్నారు. దీనివల్ల ప్రతి క్వింటాల్‌పై రైతులు దాదాపు రూ. 2,000 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో కురిసిన ఎడతెగని వర్షాల కారణంగా పత్తి తడిసిపోయి, తేమ శాతం పెరిగి రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు ఇదే సాకును చూపించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తేమ ఎక్కువగా ఉన్న పత్తి కొనుగోలును చేయకుండా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. రైతుల విజ్ఞప్తులను ఏమాత్రం పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వాలకు ఉన్న ఉదాసీనతకు నిదర్శనం అన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉద్దేశపూర్వకంగా కొర్రీలు పెడుతోందని ఆరోపించారు. గతంలో ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు పరిమితి ఉండగా, దాన్ని ఏకంగా 7 క్వింటాళ్లకు తగ్గించడం రైతులకు మరింత ఇబ్బందిగా మారిందన్నారు. జిన్నింగ్ మిల్లుల అవినీతి అంటూ కుంటి సాకులు చెబుతూ కేవలం ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తే, మిగిలిన పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ఆయన ప్రశ్నించారు. మరోవైపు జిన్నింగ్ మిల్లుల పైన కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి వలన జిన్నింగ్ మిల్లులు ఒకేసారి ప్రారంభం కాకపోవడం కూడా రైతుల విక్రయాలకు ఆటంకంగా మారిందన్నారు. ఇప్పటికీ పలు జిల్లాల్లో పత్తి కొనుగోలు ఆగిపోయింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిన్నింగ్ మిల్లుల కేటగిరీల విభజనను నిరసిస్తూ మరోవైపు రేపటి నుంచి జిన్నింగ్ మిల్లులు మరోసారి బందుకు పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నెల రోజుల్లో సీసీఐ కేవలం 1.12 లక్షల టన్నుల పత్తిని మాత్రమే కొనుగోలు చేసిందని, ఈ సీజన్‌లో అంచనా వేసిన 28.29 లక్షల టన్నుల ఉత్పత్తితో పోలిస్తే ఇది అత్యంత స్వల్పమని ఎత్తి చూపారు. కేవలం రాజకీయాలపైనే దృష్టి సారించకుండా, రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ల సంక్షోభంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొత్తం 325 జిన్నింగ్ మిల్లులకు గాను 256 మిల్లులు మాత్రమే ఓపెన్ చేసి, మిగిలిన వాటిని కూడా తెరవకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వాల ఉద్దేశపూర్వక నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. మరోవైపు రైతులు తమ పత్తిని అమ్ముకునేందుకు కపస్ మొబైల్ యాప్ ఖచ్చితంగా వినియోగించాలన్న నిబంధన సడలించాలని, రైతులు పత్తి ఎప్పుడు తీసుకువస్తే అప్పుడు కొనుగోలు చేసే అవకాశం ఇవ్వాలి అన్నారు. రాష్ట్రంలోని పత్తి రైతన్నల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి ఒక ప్రతినిధి బృందాన్ని పంపించి కేంద్రం పైన ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. గతంలో ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం మొండికి వేసినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారితో పాటు మంత్రుల బృందం ఈ అంశంలో ప్రత్యేకంగా చొరవ చూపిన విషయాన్ని గుర్తు చేశారు. వెంటనే కేంద్రంపైన ఒత్తిడి తీసుకువచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# తెరుచుకున్న శబరిమల.. భక్తులకు సూచనలివే..!

మొదటి పేజీ తరువాయి



పీజీ విద్యార్థులను రంగంలోకి దింపి.. శబరిమల మార్గంలో ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు, తాత్కాలిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. పంపాబేస్‌లో 24 గంటలూ పనిచేసేలా వైద్య కేంద్రం పనిచేస్తుందని అధికారులు తెలిపారు. వైద్య శిబిరాలు ఎక్కడెక్కడున్నాయి? భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి? అనే అంశాలపై దీర్ఘకాలిక వ్యాధులు, కొమొర్బిడిటీస్‌తో బాధపడే భక్తులు అత్యవసర స్థితిలో ఎవరిని సంప్రదించాలి? అనే అంశాలపై మళయాలంతోపాటు.. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో పైన పేర్కొన్న భాషల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ట్రెకింగ్ మార్గంలో..

పంపాబేస్ నుంచి శబరిమల సన్నిధానం వరకు పలు చోట్ల అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా సముద్రమట్టానికి ఎత్తులో వెళ్తున్నప్పుడు శ్వాస ఇబ్బందులు ఎదురయ్యే భక్తుల కోసం ఆక్సిజన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మార్గంలో కొన్ని వైద్య కళాశాలలు బేస్ ఆస్పత్రులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పథనంతిట్ట జనరల్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ కార్డియాలజీ ట్రీట్ మెంట్, క్యాథ్ ల్యాబ్ ట్రీట్ మెంట్ అందుబాటులో ఉన్నట్లు వివరించారు. పంపాబేస్ వద్ద అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు. పంపాకు సమీపంలో ఉన్న అన్ని ఆస్పత్రులలో డీఫిబ్రిలేటర్లు, వెంటిలేటర్లు, కార్డియాక్ మానిటర్లు ఉంటాయని తెలిపారు. నీలక్కల్ బేస్ వద్ద పూర్తిస్థాయి ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. శబరిమల చరిత్రలోనే తొలిసారి పంపాబేస్, సన్నిధానం వద్ద ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. అటు అయ్యప్పస్వామి వంశస్తుల రాజ్యంగా పేర్కొనే పందలం వద్ద కూడా తాత్కాలిక డిస్పెన్సరీలు ఏర్పాటయ్యాయి. శబరిమలకు వచ్చే మార్గాల్లో అదూర్, వడసేరిక్కర, పథనంతిట్టల్లోనూ 24 గంటలు పనిచేసే ఆస్పత్రులు అందుబాటులో ఉన్నాయి.

భక్తులకు ప్రభుత్వ సూచనలు

ప్రస్తుతం వివిధ వ్యాధులకు చికిత్స పొందుతున్న వారు తమ వైద్య రికార్డులను వెంట తెచ్చుకోవాలి శబరి యాత్రకు కొద్దిరోజుల ముందు నుంచి నడక, తేలికపాటి వ్యాయామాలు చేయాలి పంపాబేస్ నుంచి కొండను ఎక్కేప్పుడు వేగం పనికిరాదు. నిదానంగా కొండను అధిరోహించాలి. అవసరమైతే.. తరచూ విశ్రాంతి తీసుకోవాలి కొండను అధిరోహించేప్పుడు అలసట, ఛాతీ నొప్పి రావడం, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా అనిపిస్తే.. తక్షణం వైద్య సాయం కోసం 04735 203232 నంబరుకు కాల్ చేయాలి కాచి, చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి వివిధ వ్యాధులతో బాధపడేవారు బహిరంగ ప్రదేశాల్లో లభించే చిరుతిళ్లను తినకూడదు నీలిమల, శరణ్‌గుత్తి ప్రాంతాల్లో పాములను పట్టుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ విషకీటకాలు కరిస్తే.. వెంటనే 04735 203232 నంబరుకు కాల్ చేయాలి. తాత్కాలిక వైద్య శిబిరాల్లో పాముకాటుకు విరుగుడు ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయి

# తిరుమల శ్రీవారి సేవల ఫిబ్రవరి కోటా...



అమరావతి: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని 2026 ఫిబ్రవరి నెలలో దర్శించుకోవాలని భావిస్తున్న భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన వివిధ రకాల దర్శన టికెట్లు, ఆర్జిత సేవలు, గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసే తేదీల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి, తమ ప్రణాళికకు అనుగుణంగా టికెట్లను బుక్ చేసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ మొత్తం నవంబర్ 18న ప్రారంభం కానుంది.

నవంబర్ 18న ఆర్జిత సేవల ఎలక్ట్రానిక్ డిప్

తిరుమల శ్రీవారికి నిర్వహించే సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన ఉంటుంది. ఈ సేవా టికెట్లను టీటీడీ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తుంది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఈ సేవల కోటా కోసం నవంబర్ 18వ తేదీ ఉదయం 10 గంటల నుంచి భక్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ నమోదు ప్రక్రియ నవంబర్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఎలక్ట్రానిక్ డిప్‌లో టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు రుసుము చెల్లించి, టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

నవంబర్ 21, 24 తేదీల్లో వివిధ టికెట్ల విడుదల

నవంబర్ 21వ తేదీ ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటికి సంబంధించిన దర్శన స్లాట్ల కోటాను అందుబాటులో ఉంచుతుంది. ఇక నవంబర్ 24వ తేదీన పలు ముఖ్యమైన దర్శన టోకెన్లను విడుదల చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారి కోసం ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది.

నవంబర్ 25న ప్రత్యేక ప్రవేశ దర్శనం, గదుల కోటా

భక్తులు అత్యధికంగా ఎదురుచూసే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను నవంబర్ 25వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. దర్శన టికెట్లతో పాటు వసతి సౌకర్యం కూడా ముఖ్యమే కాబట్టి, తిరుమల మరియు తిరుపతిలో గదుల కేటాయింపునకు సంబంధించిన ఆన్‌లైన్ కోటాను కూడా నవంబర్ 25న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. భక్తులు శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు, గదుల బుకింగ్ కోసం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ https://ttdevasthanams.ap.gov.in ను మాత్రమే సంప్రదించాలని, నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం..

# కొత్తవలసలో థీమ్ సిటీ



అమరావతి: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న మాస్టర్‌ప్లాన్ రోడ్ల పనులను ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో అభివృద్ధి పనులపై ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. విశాఖ నగరాభివృద్ధిలో భాగంగా వీఎంఆర్‌డీఏ చేపట్టిన 8 ఎంఐజీ ప్రాజెక్టులతో పాటు రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. నగరానికి ఐకాన్‌గా నిలిచేలా కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, కొత్తవలస వద్ద 120 ఎకరాల విస్తీర్ణంలో ఒక థీమ్ బేస్డ్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి, జూన్ నెలాఖరు నాటికి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. విశాఖ మాస్టర్‌ప్లాన్ డిజైన్‌ను కూడా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ఆయన వివరించారు. నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## పవన్ పేషీలో సురేష్ అనే వ్యక్తి ఎవరూ లేరు...

## వైసీపీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: జనసేన

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయంపై వైసీపీ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తోందని జనసేన పార్టీ తీవ్రంగా ఆరోపించింది. పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడని, అతడు అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని వైసీపీ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఈ నిరాధార ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు జనసేన ఒక ప్రకటనలో వెల్లడించింది. అసలు ఉప ముఖ్యమంత్రి పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేయడం లేదని జనసేన స్పష్టం చేసింది. గతంలోనూ అనేక నిరాధార ఆరోపణలు చేసిన వైసీపీ, ఇప్పుడు ఏకంగా ఉప ముఖ్యమంత్రి కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని మండిపడింది. పవన్ కల్యాణ్ నిబద్ధత, పారదర్శకతపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తించేందుకే ఈ అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారని ఆరోపించింది. ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ పేర్కొంది. నిరాధార ఆరోపణలు చేసిన వారిపై, అలాగే నిజానిజాలు నిర్ధారించుకోకుండా వార్తలను ప్రచురించిన వారిపై కూడా కేసులు నమోదు చేసేందుకు తమ పార్టీ న్యాయ విభాగం సిద్ధంగా ఉందని ఆ ప్రకటనలో హెచ్చరించింది.

## ఏపీ అభివృద్ధి అంతా డొల్ల...

# చంద్రబాబు విజన్ ఇదేనా?



అమరావతి: వైసీపీ అధినేత జగన్... సీఎం చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. కాగ్ విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు. "2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో చాలా నిరుత్సాహకరమైన వృద్ధిని వెల్లడిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు వేగంగా పెరుగుతాయని టీడీపీ, జనసేన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వ ఆర్థిక పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో గతేడాదితో పోలిస్తే కేవలం 7.03 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు వినియోగానికి అద్దం పడతాయి. ఈ రెండింటి ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే కేవలం 2.85 శాతం మాత్రమే పెరిగింది. గత రెండేళ్ల (2023-24 నుంచి 2025-26) మొదటి అర్ధభాగంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి వార్షిక వృద్ధి రేటు కేవలం 2.75 శాతంగా ఉంది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం. అయినా, రాష్ట్రం అద్భుతమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని చంద్రబాబు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. 2024-25లో 12.02 శాతం, 2025-26లో 17.1 శాతం జీఎస్‌డీపీ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉంటే పన్నుల రాబడి కూడా 12 శాతం నుంచి 15 శాతం వరకు పెరగాలి. కానీ వాస్తవ వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే. మరోవైపు, మూలధన వ్యయం గత రెండేళ్లలో మైనస్ 16 శాతం వార్షిక వృద్ధి రేటుతో క్షీణించడం మరింత బాధాకరం. 2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్ర సొంత పన్ను రాబడి ఏటా సగటున 9.87 శాతం పెరిగింది. జీఎస్‌డీపీ వృద్ధి 10.23 శాతంగా నమోదైంది. ఆ గణాంకాలకు, ఇప్పటి వృద్ధికి పొంతన లేదు. మరి ఇంత తక్కువ రాబడి వృద్ధితో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు ఎలా చెప్పగలరు? ఈ ప్రభుత్వ హయాంలో వేగంగా దూసుకుపోతున్నది ఒక్క అప్పుల విషయంలోనే. ఇప్పటివరకు టీడీపీ కూటమి ప్రభుత్వం రూ. 2,06,959 కోట్లను అప్పుగా తీసుకుంది లేదా ఒప్పందాలు చేసుకుంది. ఇది గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో 62 శాతం అని గణాంకాలు చెబుతున్నాయి" అని జగన్ తన ట్వీట్ లో వివరించారు.

## తుంబూరు దయాకర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం: లోకల్ గైడ్ :రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుక శనివారం రాత్రి ఖమ్మం నగరంలో జరగగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఉభయ జిల్లాల్లోని పలువురు ఎమ్మెల్యేలతో కలిసి దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు.... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### నాణ్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలిఖమ్మం నగరంలోని

### మామిళ్ళగూడెం 49 డివిజన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం: లోకల్ గైడ్: ప్రశాంతమైన ఖమ్మం కోసం ప్రజాప్రభుత్వ పనిచేస్తుందని, నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం స్థానిక 49 డివిజన్ మామిళ్ళగూడెం లో మున్సిపల్ సాధారణ నిధులు 247 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. స్థానికంగా ఉన్న వృద్దురాలిని మంత్రి అప్యాయంగా పలకరిస్తూ పింఛను వస్తుందా, సన్నబియం ఇస్తున్నారా అని ఆరా తీసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాభివృద్ధి లో నా శక్తి వంచన లేకుండా పనిచేస్తూ, పది కాలాల పాటు నాణ్యత ఉండేలా భవిష్యత్ తరాలకు ఉపయోగ పడేలా అభివృద్ధి ఉంటుందని అన్నారు. పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రజా భాగస్వామ్యం తోనే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి అని అన్నారు.ప్రజల అంగీకారంతోనే నగరంలో రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, మురికి కాల్వలలో వేయవద్దని సూచించారు. నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరిస్తే, నష్టపోయే ప్రజలకు మంచి పరిహారం అందిస్తూ ఆదుకుంటున్నామని మంత్రి తెలిపారు. కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలో వెడల్పు చేయాల్సిన రోడ్ల వివరాలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, స్థానిక కార్పోటేటర్ దుద్దూకురి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరుకురు మామిడి తోటలో కమ్మ మహాజన సంఘం



ఖమ్మం: లోకల్ గైడ్ :గొల్లగూడెం:- చెరుకురు మామిడి తోటలో కమ్మ మహాజన సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాస వన భోజన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ గారు పాల్గొన్న ముఖ్య నాయకులు

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను సన్మానించిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి




హైదరాబాద్ నవంబర్ 16 : (లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ నియోజవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ గెలుపు పట్ల కొత్తపల్లి తిరుపతి హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.అనంతరం కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నవీన్ యాదవ్ పైన సోషల్ మీడియా వేదిక గా అనేక దుష్ప్రచారాలు చేసిన కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ను 25 వేల మెజారిటీతో గెలిపించడం ఆనందంగా ఉందన్నారు. ఉప ఎన్నికల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహద పడ్డ ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్, మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అజారుద్దీన్, మంత్రి వివేక్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు ఓయూ జేఏసీ నాయకులు, కవులు కళాకారులు, మేధావులకు,ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో రమేష్, రాజేందర్, శివాజీ, అరుణ్, ముక్క రమేష్, చరణ్, శ్రీను, సురేష్, నాగరాజు, సంతోష్, నరేష్ ఇతరులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంభం మంచి సోదరున్ని కోల్పోయింది, చాలా బాధాకరం, దురదృష్టకరం

### . కె.నరసింహా, జిల్లా ఎస్పీ సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహా.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ మృతి దేహానికి ప్రభుత్వ ఆస్పటల్ నందు జిల్లా ఎస్పీ నరసింహా పూలమాల వేసి నివాళి ఘటించారు . ఈ సందర్భంగా కే నరసింహా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ కమలాకర్ మృతి చెందడం చాలా బాధాకరం, ఈ సంఘటన చాలా దురదృష్టకరం అన్నారు. కమలాకర్ మంచి సర్వీస్ రికార్డు కలిగిన వ్యక్తి, ఒక మంచి పోలీస్ కోల్పోయాం అని ఎస్పీ నరసింహా ఆవేద వ్యక్తం చేశారు, కమలాకర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం అని, కమలాకర్ ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకెళతాము అన్నారు, పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజల రక్షణలో, సమాజ రక్షణలో ప్రాణాలు పణంగా పెట్టీ నిరంతరం పని చేస్తున్నారు. విధుల నిర్వహణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఎస్పి కే నరసింహా వెంట డి.ఎస్.పి ప్రసన్న కుమార్, సీఐ నాగేశ్వర్రావు, సి ఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ ఉన్నారు

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ 42 శాతం న్యాయ సాధన దీక్ష.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ జాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ .కృష్ణన్న పిలుపుమేరకు, నల్లగొండ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఎన్జీ కాలేజీ ఆవరణంలో న్యాయ సాధన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి దీక్షలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పూర్తి అధికారం ఇవ్వడం జరిగింది. 243 బి 6 ఆర్టికల్ ప్రకారం ఇవ్వడానికి స్వయం ప్రతిపత్తి కల్పించింది. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నారు . ఇప్పటికైనా 42% రిజర్వేషన్ను చట్టం చేస్తూ ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు . విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే పార్లమెంట్లో బిల్లు పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి నట్లయితే చట్టబద్రత ఉంటుంది. దాని బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే 42% చట్టబద్ధత కల్పించిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ విజయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, అఖిలభారత యాదవ సంఘం జిల్లా కార్యదర్శి సుంకరబోయిన శివకుమార్ యాదవ్, విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు, కుకుడాల ఏడుకొండలు, సట్టు యాదగిరి, వీరమల్లు నాగరాజు గౌడ్, దబ్బికారు రాజు, చల్లుకా చారి, రజక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం శంకరయ్య, పగిళ్ల సైదులు, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు కర్నాటి ధనుంజయ, మేడబోయిన సాయి, వినోద్, మచ్చ నాగరాజు యాదవ్,కొగ్గరి శ్రీనివాస్, కర్నాటి మచ్చ గిరి, బీసీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల మల్లయ్య అరుణ ల కూతురు వివాహం చిట్యాల పట్టణంలోని బి ఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు , మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి,మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్,జనపాల శ్రీను, సాగర్ల భిక్షం, కురుపతి లింగయ్య పాకాల దినేష్ ,బొడ్డు శ్రీను, ఉయ్యాల నరేష్, గంగాపురం వెంకన్న, సత్తయ్య, అనంతుల శంకర్ ,పోలగోని శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో తనదైన శైలిలో శ్రమిస్తున్న వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి



మిర్యాలగూడ నవంబర్ 16( లోకల్ గైడ్,తెలంగాణ )మిర్యాలగూడ పట్టణం 25 వ వార్డు కృష్ణ కాలనీ సిపిఆర్ అపార్ట్మెంట్ రిత్విక్ అపార్ట్మెంట్ ఏరియాలో బైపాస్ రోడ్డు ప్రక్కన గుర్తుతెలియని వ్యక్తులు చెత్తను చికెన్ సెంటర్ల వాళ్లు వ్యర్థాలను రాత్రి సమయంలో రోడ్డు పక్కనే వేయడం వల్ల వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ దోమలు పందులకు స్థావరాలుగా మారి కాలనీవాసులు చుట్టుపక్కల అపార్ట్మెంట్ వాసులు రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బంది పడుతుండడం గ్రహించి వెంటనే మున్సిపల్ సిబ్బంది సహకారంతో జెసిబి ఐదు ట్రాక్టర్ల సహకారంతో వ్యర్థాలను తొలగిస్తున్న 25వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి వారు మాట్లాడుతూ వ్యాపారస్తులు కానీ కాలనీవాసులు కానీ దయచేసి రోడ్లపై చెత్తను వేయకూడదు అని తెలియపరుస్తూ వ్యర్థాలను చెత్తను మున్సిపల్ వాహనం లో వేసి మున్సిపాలిటీ వారికి సహకరించగలరని కోరారు ఇచ్చట చెత్తను కానీ వ్యర్థాలను కానీ వేసినట్లయితే వారిపై మున్సిపాలిటీ వారు తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాథోడ్ ఉపేందర్ యశ్వంత్ శంకర్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల న్యాయసాధన దీక్ష విజయవంతం

### బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ నవంబర్ 16 (లోకల్ గైడ్,తెలంగాణ)బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఇచ్చిన పిలుపుమేరకు మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బీసీల న్యాయ సాధన దీక్ష ను నిర్వహించిన బి సి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42% విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కు చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలను అణిచివేస్తున్న రాజకీయ పార్టీలకు త్వరలోనే తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటున్న కొంత మంది అగ్రవర్ణాలకు తగిన బుద్ధి చెప్పి రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి... కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంకర్ నాయక్, తమ్మడ బోయిన అర్జున్ , ఎండి సలీం , పగిడి రామలింగ యాదవ్, దశరథ్ నాయక్, పోలగానివెంకటేష్ గౌడ్, జక్క నాగేశ్వరరావు, సిద్ధం రాజు, బోయపల్లి రవీందర్ గౌడ్, ఉపేందర్, ఎర్రవెల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివశక్తి పాదయాత్ర విజయవంతం.



మిర్యాలగూడ నవంబర్ 16( లోకల్ గైడ్,తెలంగాణ)మిర్యాలగూడలో ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ ఆదివారంనిర్వహించబడిన శ్రీ శివ శక్తి పాదయాత్ర అత్యంత ఘనంగా, విజయవంతంగా పూర్తయింది. ఉదయం 8 గంటలకు శ్రీ గణేష్ దేవాలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర నేరుగా శ్రీ సోమేశ్వరాలయం సోమప్ప దేవాలయం వరకు భక్తుల సందడిలో కొనసాగింది.సోమప్ప దేవాలయానికి చేరుకున్న భక్తులు అక్కడ ఆవుపాలతో స్వామివారికి శ్రద్ధతో అభిషేకంనిర్వహించారు.భక్తులంతా కార్తీక దీపాలు వెలిగిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పునర్నిర్మించారు. భజన బృందం ఆలపించిన భజనల్లో భక్తులు భక్తి పరవశంతో పాల్గొని శివనామస్మరణలో నిండిపోయారు.భక్తజన బృందంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అన్నదానానికి ముందుకు వచ్చినవారు రచ్చ సత్యనారాయణ కటకం రామకృష్ణ దాతృత్వంతో సోమప్ప దేవాలయంలో అలంకరణ కానీ పాలాభిషేకం తదితర ఖర్చులన్నీటికి వేరే బాధ్యత వహించారుఈ సందర్భంగా సుమారు 1500 మంది భక్తుల కోసం అన్నప్రసాదం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది.వచ్చిన భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించి శివానుగ్రహం పొందారు.అలాగే, పాదయాత్రలో పాల్గొన్న ప్రతి భక్తుడికి సోమప్ప సోమారం వద్ద తీర్థ ప్రసాదం విథరణ చేయడం జరిగింది.కార్యక్రమమంతటా భక్తులు చూపిన ఉత్సాహం, శ్రద్ధ, నియమం పాదయాత్రకు మరింత శోభనుతీసుకొచ్చాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులందరికీ భక్తజన బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతుంది.భక్తజన బృందం మిర్యాలగూడ లో ఆది నుంచి మొదలుపెట్టిన గురువు ఇనుకుల రామ్మోహన్రావు బృందం కోల సైదులు ముదిరాజ్ అధ్యక్ష స్థానంలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొని భక్తులందరినీ పాదయాత్ర వైపు మళ్లించడానికి ప్రయత్నం చేశారు ఇట్టి కార్యక్రమంలో రచ్చ మధు నర్సింగ్ వెంకటేశ్వర్లు జైని శ్రవణ్ కోల శ్రీనివాస్ ముదిరాజ్ ములా లీల తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఇసుక బావి మల్లన్న ఆలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నూతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ ఇసుక బావిలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున మల్లన్న స్వామి దేవాలయం ఆవరణలో నిర్మించ తలపెట్టిన గదులు, షెడ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తులసి రెడ్డి, దామోదర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం-ప్రజాస్వరం ప్రబలే శక్తి, జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): నిజం, నిష్పక్షపాతం, ప్రజాస్వామ్య విలువలను కాపాడే ప్రధాన స్థంభం జర్నలిజం. ప్రజలకు సమాచారం అందించడం మాత్రమే కాదు, సమాజంలో ని సమస్యలను వెలికి తీసి పరిష్కార మార్గాలను చూపడంలో పాత్రికేయుల పాత్ర అపూర్వం. ప్రతి వార్త వెనుక ఉన్న కష్టాన్ని, ధైర్యాన్ని, దృఢసంకల్పాన్ని ఈ ప్రత్యేక దినం మనకు గుర్తుచేస్తుంది. సత్యాన్ని ప్రజలకు చేరవేయాలన్న బాధ్యతతో పని చేసే ప్రతి పాత్రికేయుడికి, ప్రతి పత్రికా సంస్థకు హృదయపూర్వక వందనాలు. తమ కలంను సమాజానికి శక్తిగా మార్చి, మాటలకు నిజమైన విలువనిచ్చే జర్నలిస్టుల సేవ అమూల్యం, అపూర్వం. ఇప్పటి సమాచార యుగంలో వార్తలు వేగంగా మారుతున్నా, జర్నలిజం యొక్క ధర్మం మాత్రం మారలేదు, సత్యం కోసం నిబద్ధత, ప్రజల కోసం బాధ్యత. ప్రజాస్వరం బలపర్చడంలో పత్రికల పాత్ర ఎల్లప్పుడూ కీలకంగా ఉంటుంది. సత్యం కోసం జర్నలిజం చేసే ప్రయాణం నిరంతరం కొనసాగాలి.ప్రజాస్వరం ఎల్లప్పుడూ ధైర్యంగా, బలంగా వినిపించాలి. జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు.

## కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక మాస వనబోజనాలు

### -మహోత్సవంలో మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర రావుకు ఘన సన్మానం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి) కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహోత్సవం భక్తి, ఆనందాల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహాసభ ఉపాధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, మణికొండ రమేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు పుంజాల దత్తు మూర్తి, సప్పిడి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ వారు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, ఆయన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాపు, మున్నూరుకాపు, బలిజ, తూర్పుకాపు, ఒంటరికాపు వర్గాల నేతలు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తిక మాస వనభోజనాలను విజయవంతం చేసారు.

## సత్యనారాయణ, శారద కుటుంబానికి -ఆర్థిక సహాయం అందజేసిన..మిరియాల ప్రీతమ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తికి చెందిన సత్యనారాయణ, శారద కుటుంబం ఇటీవల లో పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కొడుకు, కోడలు మరణంతో వారి పిల్లల చదువు బాధ్యతలు మంచిగా నెరవేర్చుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ కుటుంబానికి మిరియాల ప్రీతమ్ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. పిల్లలు బాగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించాలి అని, తద్వారా నానమ్మ తాతలని గౌరవంగా చూసుకోవాలని, వారి కుటుంబానికి తగిన సహాయం అందించాలని తెలిపారు. ప్రజలలో కూడా సహానుభూతి కలిగి, ఈ కుటుంబానికి తోచినంత ఆర్థిక సహాయం అందించాలి అని పిలుపునిచ్చారు. అలాగే మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు, సమాజంలో ఇలాంటి బాధిత కుటుంబాలకు ముందుండి సహాయం అందించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్య నారాయణ కుటుంబ సభ్యులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు

## కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక మాస వనబోజనాలు

### -మహోత్సవంలో మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర రావుకు ఘన సన్మానం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి) కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహోత్సవం భక్తి, ఆనందాల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహాసభ ఉపాధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, మణికొండ రమేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు పుంజాల దత్తు మూర్తి, సప్పిడి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ వారు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, ఆయన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాపు, మున్నూరుకాపు, బలిజ, తూర్పుకాపు, ఒంటరికాపు వర్గాల నేతలు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తిక మాస వనభోజనాలను విజయవంతం చేసారు

## జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సమక్షంలో

### -బొల్లారంలో బీజేపీలో భారీగా చేరిన యువత



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని బొల్లారం మున్సిపాలిటీలో యువత భారీగా బీజేపీలో చేరారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీతో అభివృద్ధి నాయకత్వం, స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రభావంతోనే ఈ చేరికలు జరుగుతున్నాయని పార్టీ నేతలు పేర్కొన్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ అధ్యక్షుడు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన చేరికల కార్యక్రమంలో 13వ వార్డు పాతబస్తీ, పెద్దమ్మ గుడి ప్రాంతానికి చెందిన 30 మంది యువకులు, 14వ వార్డుకు చెందిన సమీర్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు బీజేపీలో చేరారు. కిషోర్ చారి నేతృత్వంలో వచ్చిన యువతకు గోదావరి అంజిరెడ్డి, ఆనంద్ కృష్ణారెడ్డి కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భరత్ చారి, రవీందర్ రెడ్డి, అఖిల్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు అరుణ్, బన్నీ, విష్ణు చారి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘ కార్తీకమాస వనభోజన మహోత్సవంలో

### -పాల్గొన్న..మారబోయిన రవి యాదవ్



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కూకట్ పల్లి కేపీ హెచ్ బి మలేషియా టన్ షిప్ లో ఘనంగా యాదవ కార్తీక మాస వనబోజనాలు జరిగినాయి. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్, మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ఆల్ ఇండియా యాదవ మహాసభ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ మలేషియా టౌన్‌షిప్ ఎదురుగా గోవర్ధనగిరి కృష్ణ మందిర్ వద్ద నిర్వహించిన 19వ యాదవ కార్తీకమాస వనభోజన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ.. సంఘ ఐక్యత, సంప్రదాయ విలువలు, కర్తికమాస భక్తి భావాలను ప్రతిబింబించే ఈ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని రవి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్‌తో పాటు సంఘ నాయకులు, యాదవ సోదర సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

### క్లాత్ మర్చంట్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభలో డబ్బికార్



మిర్యాలగూడ నవంబర్ 16 (లోకల్ గైడ్,తెలంగాణ )కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ద క్లాత్ మర్చంట్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాత్ మర్చంట్ లో పనిచేసే కార్మికుల చేత యాజమాన్యాలు వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి పది నుంచి 12 గంటలు పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. రోజంతా కష్టపడిన కనీస వేతనం అందక వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపింగ్ మాల్స్ లో విధులు నిలబడి ఉండాల్సి ఉంటుందన్నారు. దాని వలన అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. పెరిగిన ధరలతో వేతనాలు సరిపోక సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వచ్చే వేతనం సరిపోక అప్పుల పాలవుతున్నారన్నారు.కనీసం కార్మికులు సంఘం పెట్టుకునే అవకాశం కల్పించకుండా ఒత్తడికి గురి చేస్తున్నారని చెప్పారు. క్లాత్ మర్చంట్ వర్కర్స్ కు కనీస వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలుచేయాలన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. వర్కర్లు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. కార్మికల పక్షాన సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డబ్బికార్ మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా దైద దేవయ్య, ఉపాధ్యక్షులుగా రాపోలు శ్రీనివాస్,జె. గురువయ్య, సహాయ కార్యదర్శిగా రఘుకుమార్, వెంకటస్వామి, కోశాధికారిగా సుబ్బారావు లను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వవెంకటేశ్వర్లుజిల్లా సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతంరెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పరు శురాములు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, ఆ యూనియన్ నాయకులు దేవయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## దుబ్బ రూప కుటుంబ సభ్యులను పరామర్శించిన గుత్తా అమిత్ రెడ్డి.



నల్లగొండ.( లోకల్ గైడ్).నల్గొండ పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ ని , వారి కుటుంబ సభ్యులను ఆదివారం తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యం కారణంగా ఇటీవల దుబ్బ అశోక్ సతీమణి దుబ్బ రూప మరణించడం చాలా బాధాకరం అని వారి ఆత్మకి శాంతి చేకూరాలని, వారికి నివాళ్ళు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మందడి మధుసుధన్ రెడ్డి, రేణుక ఎల్లమ్మ దేవాలయం మాజీ చైర్మన్ కంచరకుంట్ల గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు హర్షనీయం.

## సూర్యాపేట డి ఎం హెచ్ ఓ డాక్టర్ పెండెం వెంకటరమణ.

### కో హెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో

### ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన సూర్యాపేట డిఎంహెచ్ఓ పెండెం వెంకటరమణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షినియం అభినందనీయమని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రమణ అన్నారు. సూర్యపేట పట్టణ పరిధిలోని కోహెన్స్ లైఫ్ సైన్స్ లిమిటెడ్ కంపెనీ ప్రక్కన ఉన్న భరోసా సెంటర్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్యపేట జిల్లా వైద్యాధికారి పెం డం వెంకటరమణ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మొదటగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నందుకు కోహెన్స్ మేనేజ్మెంట్ వారిని అభినందించారు. ఉచిత వైద్య పరీక్షలు చేసి వారి వ్యాధులను నిర్ధారించి వారికి కావలసిన నెలసరి మందుల్ని కూడా ఉచితంగా అందజేయడం హర్శించదగ్గ విషయమని ఆయన అన్నారు. అనంతరం కంపెనీ ఏజీఎం హెచ్ఆర్ పైలాశంకరరావు మాట్లాడుతూ కోహెన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని లైఫ్ సైన్సెస్ పరిసర ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ మేనేజర్లు జిమ్ ఈ హెచ్, ఎస్ రమణారెడ్డి ఎం శ్రీనివాసరావు, దుస్సా సైదులు, వైద్య సిబ్బంది, కంపెనీ ఉద్యోగులు, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.




## కోటయ్య గూడెం మాదన్న చెరువును పరిశీలించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### . కురంపల్లి వద్ద ఎస్ఎల్బీసీ కెనాల్ నుండి లిఫ్ట్ ద్వారా

### మాదన్న చెరువుని నింపాలని ఎమ్మెల్యే కి విన్నవించిన కోటయ్య గూడెం గ్రామస్తులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). కోటయ్య గూడెం లోని మాదన్న చెరువును మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు . కోటయ్య గూడెం గ్రామ ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి ఆయన చెరువు కట్టను పరిశీలించారు.. ఎమ్మార్పీ నుండి ఉదయ సముద్రం వరకు వచ్చే ఎస్ ఎల్ బి సి కెనాల్ పై కురంపల్లి వద్ద మోటార్ ని ఏర్పాటు చేసి నీటిని లిఫ్ట్ చేసినట్లయితే మాదన్న చెరువును నింపవచ్చని, ఈ చెరువు నిండితే ఉడతల పల్లి చెరువుతోపాటు కస్తాల గ్రామానికి చెందిన భూములు మొత్తం సస్యశ్యామలగా మారుతాయి అని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి వివరించారు.. గతంలో జి ఎడవెల్లి గ్రామం నుండి చండూరు పట్టణానికి త్రాగునీటిని అందించడానికి ఏర్పాటుచేసిన పైపులైను వృధాగా ఉన్నదని కురంపల్లి వద్ద ఒక మోటార్ను ఏర్పాటు చేసి ఆ పైప్ లైన్ కి కనెక్షన్ చేసినట్లయితే చాలా తక్కువ ఖర్చుతో మాదన్న గూడెం చెరువును నింపే అవకాశాలు ఉన్నాయని ఈ విషయాలను పరిశీలించాలని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు..సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా మాదన్న చెరువు పై దృష్టి సారిస్తానని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి రూ 50 వేలు ఆర్థిక సహాయం అందజేత



హుస్నాబాద్, నవంబర్ 16 లోకల్ గైడ్:- అనారోగ్యంతో మృతి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి ఆ గ్రామస్తులురూ 50 వేలు ఆర్థిక సహాయం అందచేసి మానవత్వం చూపారు.



వివరాలలోకి వెళితే...అక్కన్నపేట మండలం, మోత్కుపల్లి గ్రామానికి చెందిన పులి శంకర్ గౌడ్ భార్య పులి రేణుక (40)అనారోగ్య కారణంగా శనివారం మరణించింది. వారికీ ఒక కూతురు, కుమారుడు ఉన్నారు నిరుపేద కుటుంబం కావున ఊర్లోని ప్రజలు గౌడ సంఘం సభ్యులు కలిపి మొత్తం రూ 50,000 జమ చేసి ఆదివారం మృతురాలి పిల్లలకి అందించారు. ధైర్యంగా ఉండాలని, ఎలాంటి సహాయం కావాలన్నా తాము అందరూ సహాయం గా ఉంటామని ఈ సందర్భంగా వారికి భరోసానిచ్చారు

## జాతీయ మెగా లోక్ అదాలత్ లో 6362 కేసుల పరిష్కారం.

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

1.జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన అండర్ ఇన్వెస్టిగేషన్ , కోర్టు విచారణలో ఉన్న ఐపీసీ కేసులు 548.2.డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఎం వి యాక్ట్ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 2515.3.ఈ పెట్టి కేసులు 3254..

4.సైబర్ క్రైమ్ 45 కేసులలో 8,84,642 రూపాయలు బాధితులకు అందజేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జాతీయ మేఘ లోక్ అదాలత్ లో 6362 కేసులు పరిష్కారమైనట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించినారు .నల్లగొండ జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 6362 కేసులు పరిష్కరించడం జరిగిందని,అలాగే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి పోగొట్టుకున్న 45 కేసులలో 8,84,642 రూపాయలు బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

## మిర్యాలగూడ లో రేపు మంత్రుల పర్యటన ఏర్పాట్లు పరిశీలన



మిర్యాలగూడ నవంబర్ 16 (లోకల్ గైడ్, తెలంగాణ )మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న పౌర సరఫరాల శాఖ, నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,రోడ్లు మరియు భవన నిర్మాణల శాఖ సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పర్యావరణ ఏర్పాట్లనుజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలిసి పరిశీలిస్తున్నశాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రులు ఉదయం 9:30 నిమిషాలకు హెలిప్యాడ్ ల్యాండ్ అయిన అనంతరం రోడ్డు మార్గం ద్వారా కాల్వపెల్లి నందు శెట్టి పాలెం నుంచి అవంతిపురం వరకు నిర్మిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డు కు శంకుస్థాపన చేయడం జరుగుతుంది..అనంతరం ఈదులగూడ బైపాస్ నందు గల కే ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన బిల్డింగ్ ప్రారంభిస్తారు.అనంతరం హౌసింగ్ బోర్డు నందు ప్రభుత్వం జూనియర్ కళాశాల నందు నిర్మించిన నూతన భవనం ప్రారంభిస్తారు.అనంతరం పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో 75 కోట్ల 25 లక్షలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శిలాపలకాలు ప్రారంభిస్తారు.అనంతరం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొంటారు.అనంతరం 12:30 నిమిషాలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మీడియా సమావేశంలో పాల్గొననున్నారు.



## బృందావన్ పార్క్ లో వనభోజనం



హైదరాబాద్ నవంబర్ 16 : (లోకల్ గైడ్ ప్రతినిధి )సనత్ నగర్ మోడల్ కాలనీ హెల్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనభోజనం కార్యక్రమం ఆదివారం నాడు నిర్వహించారు కార్యక్రమంలో సారెపల్లి కొండలరావును ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు బృందావనం పార్క్ లో నిర్వహించారు దండ బుచ్చిబాబు, ఆధ్వర్యంలో ప్రారంభించి మానవ సేవ సమితి ప్రారంభించారు. సుభిక్షంగా సంతోషంగా సుభిక్షంగా ఉండాలని చుక్క కొండయ్యచౌదరి, అన్నారు చిన్న కొండ.సాయి, బుజ్జి బాబు ఘనంగా సత్కరించారు. హరి ప్రసాద్ అభినందనలు తెలిపారు మాచారావు,శేషి, లత తదితరులు పాల్గొన్నారు

## కార్తీక మాసం చివరి సోమవారం ఒక్క రోజు

### –శివారాధన కోటి జన్మల పుణ్యం అందిస్తుందని పండితుల అభిప్రాయం





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): నవంబర్ 17 కార్తీక మాసంలోని పవిత్రమైన చివరి సోమవారం. హిందూ ధర్మంలో కార్తీక మాసం అత్యంత పుణ్యఫలదాయక మైన నెలగా భావించ బడుతుంది. ఈ మాసంలో సోమవారాలు, పౌర్ణమి రోజులు విశేషప్రాధాన్యం కలిగినవిగా గ్రంథాలు పేర్కొంటాయి. అయితే ఈ మాసంలో గత సోమవారాలలో 365 వత్తుల దీపం వెలిగించలేని వారు, దీపదానం చేయలేని వారు నవంబర్ 17 సోమవారం ఈ లోపాన్ని సరిచేసుకునే అపూర్వ అవకాశం ఉందని పండితులు చెబుతున్నారు. పురాణోక్తంగా, కార్తీక మాసం చివరి సోమవారం చేసే శివారాధనకు విశేష పుణ్యం లభిస్తుంది. ఈ ఒక్కరోజు భక్తితో శివపూజ, దీపారాధన చేస్తే కోటి సోమవారాలు చేసినట్లుగా, కోటి జన్మల పుణ్యం లభిస్తుంది అని శాస్త్రాలు తెలియ జేస్తున్నాయి. ముఖ్యంగా ప్రదోష కాలం (సాయంత్రం సమయంలో) శివారాధన చేయడం అత్యంత శ్రేష్ఠమని పేర్కొన్నారు.

పండితుల సూచన ప్రకారం, ఆవు నెయ్యితో దీపం వెలిగించడం,శివాలయంలో దీపదానం చేయడం, రుద్రాభిషేకం, బిల్వదళ అర్చన, శివనామస్మరణ చేయడం, ఇవి చేసే భక్తులకు ఆరోగ్యం, ఆయురారోగ్యం, కుటుంబ శ్రేయస్సు, ధనసంపద, మనోకాంక్షల సాధన లభిస్తాయని చెబుతున్నారు.శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం, దీపం వెలిగించడం అంటే అజ్ఞానాంధకారాన్ని తొలగించడం. అందుకే దీపదానం అత్యున్నత దానంగా భావించబడు తుంది. కార్తీక మాసం చివరి సోమవారం చేసిన దీపారాధన, దేవాలయాలలో దీపదానం, శివపూజ మన జీవితానికి శాంతి, ఆనందం, శుభఫలితాలను ప్రసాదిస్తుందని నమ్మకం ఉంది. భక్తి, ఆధ్యాత్మికత, శ్రద్ధ, ఈ మూడింటితో చేసే శివారాధన ప్రతి భక్తుడి జీవితాన్ని ప్రకాశవంతం చేస్తుందని పండితులు సూచిస్తున్నారు.

## సత్యనారాయణ వ్రతం పూజ కు హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు



హుస్నాబాద్, నవంబర్ 16 లోకల్ గైడ్:- తెలంగాణ రాష్ట్రం సస్య శ్యామలంగా ఉండాలని, ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆదివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సత్యనారాయణ వ్రతం పూజ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా అన్నిట్లో విజయాలు చేకూరాలని కోరకున్నట్లు తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన పేదోడి సొంతింటి కల.

### మునుగోడు నియోజకవర్గం లో

### ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).చండూరు మండలం తస్కానీ గూడెంలో





నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారుతస్కానికి గూడానికి చెందిన షేక్ లతీఫ్ మున్నాబి దంపతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహాన్ని మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పాటు తన సొంత నిధులను కొంత సమకూర్చుకొని షేక్ లతీఫ్ ఇంటిని పూర్తి చేసుకున్నాడు.. నియోజకవర్గంలోనే మొట్టమొదట ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న షేక్ లతీఫ్ ఇంటికెళ్లి ఇందిరమ్మ ఇంటిని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ అధికారులు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి, తస్కానీ గూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు, చండూరు మండలం నాయకులు పాల్గొన్నారు

## గ్రంథాలయాన్ని పాఠకులు, నిరుద్యోగులు, విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాలి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్ర గ్రంథాలయాల్లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించటం జరిగింది. ఉదయం ధ్యానం మరియు వ్యక్తిత్వ వికాసములో భాగంగా జిల్లా గ్రంథాలయ కార్యదర్శి మాట్లాడుతూ, నేను ప్రతిరోజు ధ్యానం, యోగ చేయడం జరుగుతుంది. ధ్యానం వల్ల మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. నిర్వహకులు మాట్లడుతు ఈ ధ్యాన కార్యక్రమము మూడు రోజులు జరుపబడుతుంది. పాఠకులందరు పాల్గోనాలి. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారుల చిత్ర పటానికి పూలమాల వేసి స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు టి.ప్రమీల పోటీ పరీక్షల పుస్తకాలు గ్రంధాలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా పాఠకులకు 5 కంప్యూటర్స్ మరియు వైఫై సేవలు ప్రారంభించి డిజిటల్ గ్రంధాలయంగా చేయడానికి ముందుకి వెళ్తున్నాము.సంస్థ కార్యదర్శి మాట్లాడుతు ఈ వైఫై కంప్యూటర్స్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు. గాదె. వినోద్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి. బి. బాలమ్మ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రేరీస్. దుర్గా ప్రసాద్, సిద్ధార్థ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు. టి. ప్రమీల, ధ్యాన నిర్వాహకులు వెంకటా చారి, మురళి మరియు గ్రంధాలయ సిబ్బంది, పాఠాకులు పాల్గొన్నారు



## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును విమర్శించే అర్హత కవితకు లేదు.

### నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరుహరీశ్ రావును విమర్శించే అర్హత కవితకు లేదని నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరుహరీశ్ రావు 2001 నుండి నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారుడని, ఎన్నో కష్టాలు, అటుపోట్లు ఎదుర్కొంటూ ప్రజల కోసం పోరాడిన నాయకుడు అని కొనియాడారు.. హరీశ్ రావు వ్యక్తిత్వంపై కవితకు సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు.తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడే హరీశ్ రావు ముందుండి పోరాడితే, కవిత మాత్రం విదేశాల్లో ఉన్నారని ఆయన విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు మంచివారిగా, బీఆర్ఎస్ నేతలు చెడువారిగా చూపే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. “ఎవరి చేతిలో కీలు బొమ్మ అయ్యావో ప్రజలందరికీ అర్థమే” అన్నారు.హరీశ్ రావు, కేసీఆర్ కుటుంబంపై కవిత చేస్తున్న వ్యాఖ్యలు నిరాధారమని, పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు.. ఇకపై ఆమె ఆరోపణలకు ప్రతిచోటా సమాధానం ఇస్తామని హెచ్చరించారు.కవిత వ్యవహారం హరీశ్ రావును ఒంటరి చేయాలన్న కుట్రలో భాగమని, ఆయనపై అవినీతి మచ్చ వేసి బీఆర్ఎస్ను బలహీనపరచాలన్న కాంగ్రెస్ ఎజెండాకు తోడ్పాటుగా ఉందని ఆయన ఆరోపించారు. “ఆమె ప్రవర్తనతో కేసీఆర్ ఆత్మ క్షోభిస్తోంది” అని వ్యాఖ్యానించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ‘అడ్డదారిలో’ గెలిచినట్టు ఆరోపిస్తూ, ఉద్యమకారులు ఇందుకు అధైర్యపడొద్దని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మాయలో పడితే నష్టపోయేది కవితే అవుతుందని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ, మైనం శ్రీనివాస్, దోటి శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, యుగంధర్ రెడ్డి, బొజ్జ వెంకన్న, గుండెబోయిన జంగయ్య, సందీప్ రెడ్డి, గంజి రాజేందర్, భీపంగి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

సోమవారం - 17 - నవంబర్- 2025

## బృందావన్ పార్క్ లో కార్తీక వనమహోత్సవం





హైదరాబాద్ నవంబర్ 16 : (లోకల్ గైడ్ ప్రతినిధి )సనత్ నగర్ మోడల్ కాలనీ హెల్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తిక వనమహోత్సవం కార్యక్రమం ఆదివారం నాడు నిర్వహించారు కార్యక్రమంలో సారెపల్లి కొండలరావును ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు బృందావనం పార్క్ లో నిర్వహించారు దండ బుచ్చిబాబు, ఆధ్వర్యంలో ప్రారంభించి మానవ సేవ సమితి ప్రారంభించారు. సుభిక్షంగా సంతోషంగా సుభిక్షంగా ఉండాలని చుక్క కొండయ్యచౌదరి, అన్నారు చిన్న కొండ.సాయి, బుజ్జి బాబు ఘనంగా సత్కరించారు. హరి ప్రసాద్ అభినందనలు తెలిపారు మాచారావు,శేషి, లత తదితరులు పాల్గొన్నారు

## బోనమ్మ సన్నిధిలో డాక్టర్ సంపత్ కుమార్.

### - తాండూర్ ప్రజలు సుభిక్షంగా ఉండాలనీ ప్రత్యేక పూజలు.



లోకల్ గైడ్/ తాండూర్: పట్టణంలోని బోనమ్మ జాతర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బివిజి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఓల్డ్ తాండూర్ లోని శ్రీ బోనమ్మ జాతర మహోత్సవానికి హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి ఆహ్వానించారు. ఈ మేరకు తాండూర్ ప్రజలు ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలనీ, బోనమ్మ దీవెనలు పట్టణ ప్రజలకు మెండుగా ఉండాలని,పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆస్తినీ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

- బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం.
- ప్రభుత్వ అధికారులను దూషించడం సరైంది కాదు.
- స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు.



లోకల్ గైడ్/తాండూర్: ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు నగరం మల్లేశం డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులను దూషించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం మాట్లాడుతూ... తాండూర్ లోని వార్డ్ నెంబర్ 7 రాయల్ కాంట పక్కనా ఉన్న రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తుల పైన చర్యలు తీసుకొవాలని జెసిబిని కూడా సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా ప్రభుత్వ అధికారులను దూషించడం, బూతులు తిట్టడం, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.అయితే రోడ్డు ధ్వంసం చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది అని వ్యాఖ్యానించారు.కాగా రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా 15 రోజుల్లో రోడ్డు నిర్మిస్తామని ఎమ్మెల్యే చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ విధంగా చేయాలంటే తాండూర్లో చాలా మటుకు గుంతల మయమైన రోడ్లే ఉన్నాయి.ఇలా చేసుకుంటూ పోతే అలవాటుగా మారుతుంది. ఎవరైనా సరే సమస్యను పరిష్కరించే దిశగా ఉండాలి కానీ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరైన విధానం కాదంటూ, అట్టి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రజనీకాంత్, పట్టణ ఉపాధ్యక్షుడు అంతారం కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్, ప్రహ్లాద్ జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ ఆస్పత్రినీ వెంటనే ఏర్పాటు చేయాలీ.

- ఈఎస్ఐ సేవలంధక అనేక మంది కార్మికుల మృత్యువాత.
- శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులు ఎందరో.
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని వెంటనే ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అనేక మంది కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పేరున ఈఎస్ఐ డబ్బులు కట్ అవుతున్నాయి.కానీ కార్మికులకు ప్రమాదం జరిగినప్పుడు మాత్రం ఈఎస్ఐ లాంటి వైద్య సేవలు అందక చాలామంది కార్మికులు కాంట్రాక్టు ఉద్యోగులు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. అంతేకాకుండా జిల్లాలో డీసీఎల్ కార్యాలయం కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీసీఎల్ అధికారులు లేక అనేక మంది కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని వ్యాఖ్యానించారు. కావున తాండూర్ వెంటనే ఈఎస్ఐ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా కాంట్రాక్టు ఏఎన్ఎం లకు సంబంధించిన రెండు నెలలు పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని,వారిని పర్మినెంట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి బస్సు చంద్రయ్య, తాండూర్ డివిజన్ నాయకులు కృష్ణ, లక్ష్మణ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్.

### - నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్నం మహేందర్ రెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: పట్టణంలోని సాయిపూర్ కు చెందిన పట్లోళ్ళ మల్లయ్య కుమార్తె సుప్రియ - విజయ్ కుమార్ ల వివాహ వేడుకలో పాల్గొని, నూతన వదువరులను ఆశీర్వదించిన తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. అనంతరం విందు భోజనం చేసి కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్ కుమార్ ,దీప నర్సిములు,శ్యామ్ రెడ్డి,ఇందూర్ రాములు, అబ్దుల్ ఖవి, యువ నాయకులు బిర్కెట్ రఘు,అగ్గనూర్ సంకేత్,శ్రీకాంత్, అంబ్రెష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోకుని పరమార్శించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.



నల్లగొండ (లోకల్ గైడ్)నల్గొండ టౌన్ మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ ని , వారి కుటుంబ సభ్యులను ఆదివారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యం కారణంగా ఇటీవల దుబ్బ అశోక్ సతీమణి దుబ్బ రూప మరణించారు.

## కాకతీయ ఇండో గ్లోబల్ ఫౌండేషన్ -ఘనంగా 12వ వార్షికోత్సవ వేడుకలు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): బాచుపల్లి కాసాని గ్రౌండ్లో కాకతీయ ఇండో గ్లోబల్ ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం చైర్మన్ పొట్లూరి శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కార్యదర్శి జెట్టి కుసుమ కుమార్, సినీ నటులు మాగంటి మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, సినీ నిర్మాత బండ్ల గణేష్, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టి.దశరథ జనార్ధన్, కాసాని వీరేష్ ముదిరాజ్, బొల్లినేని సీనయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మువ్వ సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన వారికి అవార్డులు అందించి శాలువాలతో సత్కరించారు. ఇండో గ్లోబల్ ఫౌండేషన్ చేపట్టుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ 108 డివిజన్ నుంచి ప్రసాద్ కూడా ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్తో పాటు ఎం.ఆర్.కె.చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, రావెళ్ల శ్రీను చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, తులసి, బాలు, రాజేష్, అభిజిత్, సింహాచలం, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టుల చేత దుప్పట్ల పంపిణీ



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ : జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టులు ఆదర్శప్రాయ సేవా కార్యక్రమం నిర్వహించారు. నాగర్ కర్నూల్ పట్టణంలో నివసిస్తున్న సంచార జాతుల కుటుంబాలకు చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని టియుడబ్ల్యూజే-ఐజేయు జర్నలిస్టు యూనియన్ పట్టణ కమిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి మల్లేష్, కార్యదర్శి శ్రీశైలం ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు.జిల్లా కేంద్ర శివార్లలో నివాసముంటున్న సంచార జాతుల వారికి మొత్తం 100 దుప్పట్లు అందజేశారు. ఈ సహాయంతో వారిలో ఆనందం వ్యక్తమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టియుడబ్ల్యూజే--ఐజేయు జిల్లా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ, జర్నలిస్టు యూనియన్ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పట్టణ కమిటీని ఆయన అభినందించారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కందికొండ మోహన్, ప్రదీప్, పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి మల్లేష్, కార్యదర్శి శ్రీశైలం, కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు రాజు గౌడ్, జిల్లా ఈసీ సభ్యులు ప్రసాద్ రమణ

## తల్లిదండ్రులకు పాదుక పూజ వారి త్యాగాలకు, ప్రేమకు, కృతజ్ఞతకు గుర్తింపు.

పిల్లలకు సేవ బాధ్యత గౌరవించడం నేర్పుతుంది...

శ్రీపురంలో తల్లిదండ్రులకువైభవంగా పాదుక పూజశాస్త్రోక్తంగా శ్రీ సత్య సాయి వ్రతం.



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సత్యసాయి సేవా సమితి నాగర్ కర్నూల్ వారి అనుబంధ కార్యక్రమంలో భాగంగా శ్రీపురంలో గ్రామోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆదివారం నాడు ఉప్పల తిరుపతయ్య, పుష్ప దంపతులచే సత్యసాయి వ్రతాన్ని స్వామివారి భక్తులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీపురం లోని బాల వికాస్ విద్యార్థులచే 11 మంది తల్లిదండ్రులకు పాదుక పూజను వేదమంత్రో చరణల మధ్య నిర్వహించారు.తల్లిదండ్రుల పాదుక పూజ చేయడం అనేది వారి త్యాగాలకు ప్రేమకు కృతజ్ఞతలు తెలిపి ఒక విశిష్టమైన ప్రక్రియ అని అన్నారు.వారిని గౌరవించడమే కాకుండా సేవ చేయాలనే బాధ్యతలు పిల్లలకు నేర్పుతుందని కుటుంబ బాంధవ్యాలను బలోపేతం చేస్తుందని,తల్లిదండ్రులను దైవ సమానంగా చూడాలని భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తుందని అన్నారు. శ్రీపురం గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులను ,గ్రామ పరిధిలో వైద్య ఆరోగ్య సేవలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అందిస్తున్న ఆశా వర్కర్లలను సత్య సాయి సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.అనంతరం స్వామివారి విభూతి ప్రసాదం,తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని సామూహికంగా పంపిణీ చేశారు.స్వామివారి సేవకులు రాఘవ నందన్ స్వామివారి భక్తి పూర్వక విషయాలను వివరించారు. అనంతరం గ్రామంలో బాబా వారి పల్లకి సేవ ఆధ్యాత్మిక భజనలతో వైభవంగా ఊరేగించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హాకీం విశ్వప్రసాద్, శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఏలిమ ఈశ్వరయ్య, మహిళా కన్వీనర్ మిడిదొడ్డి సువర్ణ, యువత కన్వీనర్ గంధం భాస్కర్, గ్రామస్తులు, సత్యసాయి భక్తులు, బాల వికాస్ విద్యార్థులు ,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు రామాలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం..



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీక చివరి సోమవారం నాడు సాయంత్రం 6.30 గంటలకు శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సాయంత్రం విష్ణు సహస్ర పారాయణం, కార్తీక దీపారాధన, ఆకాశదీపోత్సవం అనంతరం శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కళ్యాణోత్సవానికి భక్తులు స్వామి అమ్మవార్లకు వడి బియ్యం, వస్త్రాలు, పూలు,పండ్లు తమ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు.అనంతరం రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే పాల్గొన్న భక్తులందరికీ అల్పాహార వసతి ఉన్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఆలయ ప్రధాన అర్చకులను నేరుగా లేదా సెల్ నెంబర్ 9440981253 లో సంప్రదించాలన్నారు.

## పెళ్లిలో'పుంజము'బీసీ సాహిత్య పుస్తకావిష్కరణ



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:బిసి సాహిత్య అస్తిత్వానికి చైతన్యానికి సూచికగా నిలిచిన సంగిశెట్టి శ్రీనివాస్ రాసిన పుంజము'బీసీ సాహిత్య విశ్లేషణ అనే పుస్తకం నాగర్ కర్నూల్ లో ఆవిష్కరణ జరిగింది.ఆదివారం నాగర్ కర్నూల్ లో సదర్ల సతీష్ మహేశ్వరీ ల వివాహ మహోత్సవానికి గుర్తుగా ఈ పుస్తకానికి ఆర్థిక సహకారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పుస్తకం సంపాదకుడు గుడిపల్లి నిరంజన్ మాట్లాడుతూ పెళ్లి సంబంధాలలో సాహిత్యాన్ని ఆదరించడం కొత్త సాంప్రదాయానికి ఈ కొత్త దంపతులు తెర లేపారని అభినందించారు.ఈ సాంప్రదాయాన్ని అందరూ పాటిస్తే అస్తిత్వ సాహిత్యము అందరికీ అందుబాటులోకి వస్తుందని వారి యొక్క కృషిని అభినందించారు.కాగా పుంజము పుస్తకాన్ని పెళ్లి కుమారుడి తల్లి అలివేలు ఆవిష్కరణ చేసింది.ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ జిల్లా నాయకులు సి.బచ్చన్న,కోళ్ల ఎల్లయ్య,బూశెట్టి సాయి బాబు,సత్యం,సదర్ల విష్ణు,జనార్ధన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసు ఫైల్ చేసిన అరెస్టుకు ఆలస్యం ఎందుకు... ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తారా? దాడులు చేస్తారా..

### –ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ మాతాంగి రేవంత్ మహారాజ్



పెద్దపల్లి, నవంబర్ 16: (లోకల్ గైడ్)బైడోవర్, రౌడీ షీట్ ఉన్న వ్యక్తి పై కేసు నమోదై ఆరు రోజులైన అరెస్టు చేయకపోవడానికి కారణం ఏంటి? ఇది ప్రజాస్వామ్యన్ని ఖునీ చేయడమేనని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ మాతాంగి రేవంత్ మహారాజ్ అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరిఖనిలోని విటల్ నగర్ లో నిబంధన విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపును అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి, మూసివేయించినందుకు కక్షతో 11వ తారీఖున రాత్రి 11గంటలకు రంజిత్ అనే వ్యక్తి ధర్మసమాజ్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కనకం గణేష్ మహారాజ్ పై దాడి చేసి ప్రాణాలు తీసేందుకు ప్రయత్నించాడన్నారు. ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తానని రౌడీ షీట్, బైండోవర్ కేసులు ఉన్నా రంజిత్ బహిరంగనే హెచ్చరికలు జారీచేసిన పోలీసులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అతడు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్య ఆరు రోజులు అవుతున్న ఎమ్మెల్యే అనుచరుడు అయినందుకే పోలీసుల అతడిని అరెస్టు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల్లో అతడి అరెస్ట్ చేయకపోతే ధర్మ సమాజ పార్టీ తరపున ధర్నాలు రాష్ట్ర నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ ఆరెపల్లి జైకర్ బాబు మహారాజ్, జిల్లా ప్రచార కమిటీ నాయకులు ఎదుల్ల శంకరయ్య మహారాజ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు అవునూరి సతీష్ కూమర్ మహారాజ్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు ఆషాడం ముఖేష్ మహారాజ్, ఆరెపల్లి లక్ష్మణ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్లో వీకెండ్ ప్రత్యేక మద్యం సేవించి

### -వాహనం నడిపిన వారిపై డ్రంక్ డ్రైవ్-468 కేసులు నమోదు-సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు పరిధిలో వారాంతం సందర్భంగా మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా మొత్తం 468 కేసులు నమోదు చేశారు. వాహనాలవారీగా కేసులు: ద్విచక్ర వాహనాలు-335, త్రిచక్ర వాహనాలు-25, నాలుగు చక్రాల వాహనాలు-107, హెవీ వాహనాలు-1, బిఏసి స్థాయిలవారీగా నిందితులు-419 మంది: 35 ఎంజీ 200, ఏంజి100 ఏంఎల్, 37 మంది: 201ఏంజ-300ఏం జి,100 ఏంజి, 12 మంది: 301ఏంజి-550 ఏంజి,100 ఎంఎల్, అన్ని నిందితులను న్యాయస్థానం ముందుకు హాజరు పరచనున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణ నష్టం జరిగితే భారతీయ న్యాయ సన్హిత (బిఎన్ఎస్) 2023 సెక్షన్ 105 ప్రకారం కేసులు నమోదు చేస్తారు. ఈ నేరానికి గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించ బడుతుంది. గత వారం 2025 నవంబర్ 10 నుండి 2025 నవంబర్ 15) డి డి కేసుల వివరాలు: మొత్తం పరిష్కరించిన కేసులు, 681, కేవలం జరిమానా విధించబడిన వారు, 613, జరిమానా, సామాజిక సేవ, 50, జరిమానా, జైలు శిక్ష,18.

## మత్స్యకారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం.యంగ్ టైగర్ విద్యావేత్త..డాక్టర్ నాగర్ కర్నూల్ ఎం ఎల్ ఏ హైదరాబాద్. రాజేష్ రెడ్డి నీ హైదరాబాద్ కొకపేట క్యాంపు కార్యాలయంలో కలిసి రేపు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం కేసరి సముద్రం లో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమనికీ ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరాడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం కమిటీ హాల్ రెండు ఎకరాల భూమిని కేటాయించాలని కోరడం జరిగింది..మీ యొక్క కోరిక మేరకు నేను మత్స్య శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి దృష్టి కీ తీసుక వెళ్ళి తప్పకుండా మీకు కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం రెండు ఎకరాల భూమిని కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది... అదేవిధంగా భవన నిర్మాణానికి అవసరమైన బడ్జెట్ ను ఎమ్మెల్యే నిధులను మంజూరు చేయిస్తాను అని తెలిపారు. నిరుపేద ప్రజలకోసమే మా ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. మత్స్యకారులు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నీ శాలువాతో సన్మానించడం జరిగింది..ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మత్స్య పారిశ్రామిక సహాకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణముదిరాజ్ ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తెప్ప రుద్రయ్య, చాపల వెంకటయ్య మరియు నాగర్ కర్నూల్ మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం అధ్యక్షుడుబచ్చలివెంకటయ్య , ఉపాధ్యక్షుడు ఆఫీస యాదయ్య ,డైరెక్టర్ తవిటి నరసింహ, జిల్లా నాయకులు తవిటి నిరంజన్ సభ్యులు , డైరెక్టర్ లు నరసింహ,ఆంజనేయులు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంగరంగ వైభవంగా శ్రీ దక్ష ప్రజాపతి మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కుమ్మరుల భోజన వన మహొత్సవం



ఖమ్మం : లోకల్ గైడ్ : ఖమ్మంఎమ్ వెంకటాయపాలెం సమీపంలోని దరిపల్లి అనంతరాములు మామిడి తోటలో ఖమ్మం జిల్లా కుమ్మరుల కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నరు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల కుల బంధువులు దక్ష ప్రజాపతి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వారు నిర్వహించిన కార్తీక సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆనందోత్సాహాలతో ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనభోజన కమిటీ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ , ఉపాధ్యక్షులు మొగిలిచర్ల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ళ వెంకటరమణ, శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ బాధ్యులు ప్రోగ్రాం ఆర్గనైజర్ కానుగుల రాధాకృష్ణ ,నాంపల్లి పాపారావు ఇలాసాగరపు ప్రసాద్, కొలిచలం చిరంజీవి కొత్తపల్లి సర్వయ్య, దరిపల్లి భాస్కర్, రాచర్ల రాజు, పోరళ్ల కృష్ణ, గుమ్మిడెల్లి సైదారావు, కానుగుల వేణు, వరికొల్లు నగేష్, వరికొల్లు లక్ష్మీనారాయణ, సలహాదారులు కొల్లూరి పరుశురాములు, ఎల్ఐసి భద్రయ్య గారు పాల్గొని ముఖ్యఅతిథిగా హాజరైన వనజీవి రామయ్య సతీమణి జానమ్మను సన్మానించారు.







# రంగరంగ వైభవంగా శ్రీ దక్ష ప్రజాపతి మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కుమ్మరుల భోజన వన మహోత్సవం



ఖమ్మం : లోకల్ గైడ్ : ఖమ్మంఎమ్ వెంకటాయపాలెం సమీపంలోని దరిపల్లి అనంతరాములు మామిడి తోటలో ఖమ్మం జిల్లా కుమ్మరుల కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నరు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల కుల బంధువులు దక్ష ప్రజాపతి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వారు నిర్వహించిన కార్తీక సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆనందోత్సాహాలతో ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనభోజన కమిటీ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ , ఉపాధ్యక్షులు మొగిలిచర్ల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ళ వెంకటరమణ, శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ బాధ్యులు ప్రోగ్రాం ఆర్గనైజర్ కానుగుల రాధాకృష్ణ ,నాంపల్లి పాపారావు ఇలాసాగరపు ప్రసాద్, కొలిచలం చిరంజీవి కొత్తపల్లి సర్వయ్య, దరిపల్లి భాస్కర్, రాచర్ల రాజు, పోరళ్ల కృష్ణ, గుమ్మిడెల్లి సైదారావు, కానుగుల వేణు, వరికొల్లు నగేష్, వరికొల్లు లక్ష్మీనారాయణ, సలహాదారులు కొల్లూరి పరుశురాములు, ఎల్ఐసి భద్రయ్య గారు పాల్గొని ముఖ్యఅతిథిగా హాజరైన వనజీవి రామయ్య సతీమణి జానమ్మను సన్మానించారు.

# మత్స్యకారుల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వ కృషి

రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ జిల్లా/ధర్మసాగర్ :రాష్ట్రం లో మత్స్య పరిశ్రమ పై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికిసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మత్స్యకారులకు 100 శాతం రాయితీతో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ రిజర్వాయర్ లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఈకార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి,రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ సాయికుమార్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రాజ్ఞానేశ్వర్,తెలంగాణ రాష్ట్ర క్రీడల ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మత్స శాఖ సంచాలకులు నిఖిల, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై 12 లక్షల 52,500 చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారుల తో పాటు పిట్టల శ్రీలత- సత్యనారాయణ, మేడ బోయిన సుధాకర్, ముప్పారపు అశోక్ కుమార్, రాయిళ్ల శేఖర్, సాంబరాజు, ముప్పారపు రజినీకాంత్, రాజు, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలో క్రీడ మైదానం ఏర్పాటు చేయాలి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు డిమాండ్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు డిమాండ్ చేశారు ఆదివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో డివైఎఫ్ఐ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ప్రస్తుత పాలకులు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చారు తప్ప ఇప్పటికి అమలు చేయడం లేదని ఆయన అన్నారు దేశంలో యువత ఎంత నైపుణ్యంతో క్రీడల్లో రాణిస్తూ ప్రపంచ దేశాలలో భారత దేశ కీర్తిని ఎంతో గొప్పగా చాటి చెబుతున్న యువతరానికి మరింత ప్రోత్సహించేందుకు జిల్లా కేంద్రాలలో క్రీడామైదానాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉమెన్స్ మహిళ ప్రపంచ కప్ లో రాణించిన అనేకమంది యువతులు గ్రామాలలో క్రీడామైదానాలు లేకున్నా స్నేహితుల సాయంతో క్రీడ పైన మక్కువతో క్రీడల్లో రాణిస్తున్నారని చెబుతున్నారు ప్రభుత్వాలు ప్రోత్సహిస్తే భారత దేశంలో యువత శక్తి చూపుతుందని ఆయన తెలిపారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అనేకమంది యువత రోజువారీగా వ్యాయామం కోసం క్రీడల కోసం జెడ్పి గ్రౌండ్ వస్తున్న కనీస వసతులు మూత్రశాలలు మంచినీళ్లు వాకింగ్ ట్రాక్ లాంటివి లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టి యువత సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కురుమయ్య డివైఎఫ్ఐ నాయకులు సుల్తాన్ మహేష్ ఆంజనేయులు బీరయ్య వెంకటేష్ వినోద్ రాము రాజు బాలు తదితరులు పాల్గొన్నారు

# కొండాపూర్‌లో కాపు, మున్నూరు కాపు కార్తీక వనభోజనాలు

-పాల్గొన్న..ప్రముఖ నాయకులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ లో కాపు, మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజన కార్యక్రమం ఐక్యత, స్నేహభావాలకు చిహ్నంగా నిలిచింది. డివిజన్ అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ..గత ఐదు సంవత్సరాలుగా వనభోజనాలను నిర్వహిస్తూ కాపు, మున్నూరుకాపు కుటుంబాలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ కుటుంబ సభ్యులగా కలిసికట్టుగా ముందుకు సాగుతున్నామని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు నాయకులు కంటెస్టెంట్ ఎంపీ గాలి అనిల్ కుమార్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్, సుప్రజ గ్రూప్ చైర్మన్ టి.ప్రవీణ్, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాఘవరావు, ప్రీతం, కొండాపూర్ కాపు సంఘం అధ్యక్షులు కత్తుల శివకుమార్, వెంకటరమణ, వెంకటేష్, శ్రీను, చందు, జనార్దన్, సంస్కృతి స్కూల్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్, తిరుపతి రెడ్డి, విజయ, ఆదిలక్ష్మి, దేవిక, రమా, శ్రీదేవి, మాధవి, కాపు, మున్నూరుకాపు కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్రీడా పాఠశాలను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ క్రీడా పాఠశాలను ఆదివారం రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ క్రీడల మత్స్యశాఖ మాత్యులు వాకిటి శ్రీహరి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్లరాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజ్ , తెలంగాణ రాష్ట్ర క్రీడల ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ సాయికుమార్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రాజ్ఞానేశ్వర్, రాష్ట్ర క్రీడల శాఖ విసి అండ్ ఎం డి సుమబాల, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు కార్పోరేటర్లు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మరియు రజక సోదరుల " కార్తీక మాస వన సమారాధన " కార్యక్రమాల్లో పాల్గొన్న పొంగులేటి శ్రీనన్న, మట్టా దయానంద్



ఖమ్మం జిల్లా సత్తుపల్లి: లోకల్ గైడ్ :సత్తుపల్లి మండలం, గౌరీగూడెం రాగ కాలేజీ లో జరిగిన "" రెడ్డి కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం లో పాల్గొన్న..... తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అయ్యగారిపేట, శ్రీ వాణి గురుకుల పాఠశాల ప్రాంగణంలో జరిగిన " ఆర్యవైశ్య కార్తీకమాస వన సమారాధన "" కార్యక్రమం లో




పాల్గొన్న....పొంగులేటి శ్రీనన్న, డాక్టర్ మట్టా దయానంద్ . అనంతరం సత్తుపల్లి పట్టణం, ఎన్టీఆర్ కాలనీ రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన " రజక కార్తీక మాస వన సమారాధన "" కార్యక్రమం లో పాల్గొన్న.... డాక్టర్ మట్టా దయానంద్ ...ఈ కార్యక్రమం లో సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, రెడ్డి సోదరులు, ఆర్యవైశ్య సోదరులు మరియు రజక సోదరులు మరియు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, కమల్ పాషా, సుబ్బారెడ్డి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా,పద్మ జ్యోతి, కంటే నాగలక్ష్మి, మాజీ కౌన్సిలర్స్, మహిళా, యూత్, నాయకులు, సత్తుపల్లి పట్టణం, మండలం, కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.....

# రామన్నపేట: స్థానిక మామిడి తోటలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ



రామన్నపేట: లోకల్ గైడ్:రామన్నపేట: స్థానిక మామిడి తోటలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాస వనభోజనలు మరియు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలోమరియు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ పాల్గొన్న ముఖ్య నాయకులు



# ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 5025 కేసులు పరిస్కారం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 5025 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 89 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1011, ఈ పెట్టి కేసులు -1281, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మరియు, మోటార్ వెహికల్ చట్టం కేసులు-2533, సైబర్ కేసులు -200 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 89,43,506 రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కమ్మవారి కష్టం ప్రపంచం గుర్తించిన విలువమంత్రి తుమ్మల



ఖమ్మం : లోకల్ గైడ్ :కార్తీక మాస సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చేరుకూరి వారి మామిడితోటలో నిర్వహించిన వనసమారాధన కార్యక్రమం సందడిగా జరిగింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కుటుంబాలు తరలివచ్చి పూజలు, వనభోజనాల్లో పాల్గొని కార్యక్రమానికి విశేష స్పందన చూపించారు. మామిడితోట మధ్య ప్రత్యేకంగా అలంకరించిన పూజా మండపం, దీపాలతో తీర్చిదిద్దిన దేవాలయ వాతావరణం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ కులం ఎక్కడ ఉన్నా అక్కడ అభివృద్ధి జరుగుతుందని, కృషి, నిబద్ధత, పట్టుదల వల్లే



అన్ని రంగాల్లో కమ్మవారు గుర్తింపు పొందుతున్నారని అన్నారు. వ్యవసాయాన్ని పునాది చేసుకుని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలపరిచిన వర్గం కమ్మవారేనని గుర్తుచేశారు. గ్రామీణాభివృద్ధి, సాగు విస్తరణ, సామాజిక సేవల్లో కమ్మ సంఘాలు చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు.ఎంఎల్సీ తాతా మధు మాట్లాడుతూ వ్యవసాయం నుంచి ఐటీ వరకు ప్రతి రంగంలో కమ్మవారి ముద్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రపంచంలోని ఏ దేశానికెళ్లినా కమ్మవారు ఎదిగి తమ ప్రతిభను చాటుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. లికష్టం అనేది కమ్మ కుల లక్షణమని, అదే ఈ వర్గాన్ని ముందుకు నడిపే శక్తి అని పేర్కొన్నారు. యువత చరిత్రను తెలుసుకుని సమాజాభివృద్ధిలో బాధ్యతగా పాల్గొనాలని సూచించారు.కార్యక్రమానికి మాజీ ఎంఎల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వనసమారాధనలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రుద్రాభిషేకం, దీపారాధన, వనపూజలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి. కుటుంబసభ్యులు కలిసి పూజలు చేయడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పిల్లల కోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు, హరతులు కార్యక్రమానికి మరింత అందాన్ని తెచ్చాయి. పాల్గొన్నవారందరికీ సంఘం తరపున వనభోజనం అందించారు. వనసమారాధన కార్యక్రమంలో కమ్మ మహాజన సంఘం అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, డా. పోతినేని భూమేశ్వర్‌రావు, కోలేటి నవీన్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితర సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# మన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో లైట్ వెయిట్ జ్యువెలరీ షో ప్రారంభం



ఖమ్మం: లోకల్ గైడ్:ఖమ్మం : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో లైట్ వెయిట్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు . ఈ షో నవంబర్ 15 నుండి నవంబర్ 24 వరకు ఉంటుందన్నారు . మన ఖమ్మం ప్రజల కోసం ప్రత్యేకంగా మగువల అందాన్ని మరింత మైమరిపించే లైట్ వెయిట్ గోల్డ్ అండ్ డైమండ్స్ ను మరియు ఫ్రీకాయ్స్ జ్యువలరీ కలెక్షన్స్ ను మన ముంగిట తీసుకొచ్చారు . సరికొత్త డిజైన్స్ రోజువారి ఉపయోగానికి పర్ఫెక్ట్ లైట్ వెయిట్ మోడల్స్ లు పెళ్లిళ్లు , ఫంక్షన్ , గిఫ్టింగులకు ప్రత్యేకంగా ప్రదర్శించడం జరిగింది . 18%14% (క్యారెట్) జ్యువలరీ ఈ షోలో ప్రత్యేకమైన ఆకర్షణంగా నిలుస్తుంది అన్నారు . స్టైల్ , ఎలాగన్స్ ఆర్టిస్ట్ ఈ ఫెస్టివల్ సీజన్ కి మే మెరుపు మా జ్యువలరీ తోనే సాధ్యమన్నారు . ఇంకా ఆలస్యం చేయడం ఎందుకు ! వెళ్దాం రండి ! అన్నట్టు చెప్పడం మారిచి పోయాను . మన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో కొనుగోలు చేసిన ఆభరణాలకి ఒక సంవత్సరం పాటు ఉచిత ఇన్సూరెన్స్ మరియు లైఫ్ టైం ఫ్రీ మెయింటినెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ ఎమ్ విష్ణు , అసిస్టెంట్ స్టోర్ హెడ్ నిహాద్ ఎం ,స్టోర్ మేనేజర్ కిషన్ రావు , అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ విష్ణు , విజయ్ , కస్టమర్ రజిత , శృతి , సఫియా , రుక్షణా , అప్సనా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాకటి శ్రీహరి కి పూలమొక్క అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు ..





హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ జిల్లా జె ఎన్ ఎస్ స్టేడియం స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర మత్స్య, క్రీడా మరియు యువజన సర్వీసులు, పశుసంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ వాకటి శ్రీహరి ని మడికొండ జంక్షన్ నందు పూలమొక్క అందజేసి శాలువాతో సత్కరించి పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు మంత్రి కి స్వాగతం పలికారు..

## సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు ఆందోళన..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల ముందు సిర్పూర్ టీ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ విద్యార్థులు ఆదివారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.సోషల్ వెల్ఫేర్ గేటు బయట విద్యార్థులు బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతు గత సంవత్సరం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ సోషల్ వెల్ఫేర్ భవనం శిధిలావస్థలో ఉండటంతో సుమారు140మంది విద్యార్థులను బెల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 9,10తరగతి విద్యార్థులను తరలించారు.భవనం శిధిలావస్థలో ఉండడంతో తమను అధికారులు కోరుట్ల,జైపూర్ తదితర ఏరియాలకు పంపిస్తు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు ఉదయం11గంటలకు టిఫిన్,మధ్యాహ్నం 3గంటలకు భోజనం పెడుతున్నారని కన్నీటి పర్యంతం అయ్యారు.తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా బెల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులు పట్టించుకోవడంలేదని వాపోయారు.తమకు బెల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో కనీస సౌకర్యాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు.తాము ఇక్కడ ఉండలేమంటు అన్ని వసతులు ఉన్న బిల్డింగ్ లోకి మార్చాలంటు విద్యార్థులు కోరారు.తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేస్తుంటే కొంతమంది ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులను మీడియా ప్రతినిధుల ముందే బెదిరింపులకు పాల్పడడం శోచనీయం.మీడియా ప్రతినిధుల ముందే బెదిరింపులకు పాల్పడుతున్న ఉపాధ్యాయులు హాస్టల్ భవనంలో ఇంకెన్ని ఘోరాలకు పాల్పడుతున్నారోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## 42% రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలి



వనపర్తి జిల్లా లోకల్ గ్రేడ్ నవంబర్ 16........వనపర్తిలో బీసీల న్యాయ సాధన దీక్ష విజయవంతంరాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలిబీసీల న్యాయ సాధన దీక్ష'లో వక్తల డిమాండ్వనపర్తి:–లి బీసీ రిజర్వేషన్లు ఎవరో ఇచ్చే బిక్ష కాదని.. తమ హక్కు అని వనపర్తి జిల్లా బీసీ నేతలు వ్యాఖ్యానించారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్ లతో బీసీ జేఏసీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట ధర్నా చౌక్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు అధ్యక్షతన బీసీల న్యాయ సాధన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు అరవింద్ స్వామి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించే విషయమై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ కావాలన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగాన్ని సవరించే విషయమై కేంద్రంపై ఒత్తిడి పెంచాలని సూచించారు. ప్రధాని సమయం ఇవ్వకపోతే ఇండియా కూటమి తరపున పార్లమెంట్ సమావేశాలను స్తంభింపచేయాలని, కేంద్రంపై పోరాటానికి కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీతో కొట్లాడుతారో, బీసీ దోషులుగా నిలబడతారో కాంగ్రెస్ ప్రభుత్వం తేల్చుకోవాలన్నారు. బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్లు సాదించేంతా వరకు బీసీ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తి లేదని చెప్పారు. బీసీల వాటా బీసీలకు దక్కితేనే న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో జనాభా మేరకు రాజకీయరంగంలో, రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు వాటా కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. బీసీల డిమాండ్ న్యాయమైనదని, సమస్యను పరిష్కరించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాలు పట్టింపులకు పోతే తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తుందని హెచ్చరించారు. కామారెడ్డి డిక్లరేషన్కు కట్టుబడి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్య దర్శి అరవింద్ స్వామి, జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రాములు మరియు బంజార విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ , ఆంజనేయులు, గోపాల కృష్ణ, అంబేద్కర్ యువసేన గండు శివుడు, ఆర్. కృష్ణ జనసేన జిల్లా నాయకులు, యువజన మండలాల అధ్యక్షులు కె. సురేష్, రాము, విరాట్, శివ, టి. ఎన్. ప్రవీణ్ కుమార్, శివ ప్రసాద్ గౌడ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో పెళ్లికి హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే...!!!



వనపర్తి జిల్లా లోకల్ గ్రేడ్ నవంబర్ 15 ........వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివారులోని చేయూత అనాధాశ్రమంలో ఆదివారం నిర్వహించిన వివాహానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.2004 సంవత్సరం అనాధగా ఆశ్రమంలో చేరిన మాధవి పెరిగి పెద్దదయింది ఈ క్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి దంపతులు అమ్మాయికి జటప్రోలు గోపులాపురం గ్రామానికి చెందిన సందీప్ రెడ్డి తో వివాహం నిర్వహించారు..ఆదివారం అనాధాశ్రమం లో నిర్వహించిన ఈ వివాహానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనాధలను చేరదీసి వారి బాగోగులు చూసుకుంటూ భవిష్యత్తు బాగును కోరి వివాహం జరిపిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి దంపతులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి...

క్రమశిక్షణ కఠోర శ్రమ లేనిదే దేనిలో విజయం సాధించలేం మంత్రి శ్రీహరి...క్రీడారంగ బలోపేతంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందన్న మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యేలు శ్రీహరి, నాయిని, నాగరాజు.హన్మకొండ జేఎన్ఎస్ స్టేడియంలో4వ క్రీడా పాఠశాలను ప్రారంభించిన మంత్రి శ్రీహరి,

పాల్గొన్న ఎమ్మెల్యేలు కడియం, నాయిని, నాగరాజు.

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ క్రీడా ప్రాధికారత సంస్థ వారి ఆధ్వర్యంలో హన్మకొండ జేఎన్ఎస్ స్టేడియంలో తెలంగాణ లో 4వ క్రీడా



పాఠశాలను ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర మత్స్య, క్రీడా మరియు యువజన సర్వీసులు, పశుసంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి వాకటి శ్రీహరి , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనరెడ్డి తో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..అనంతరం మంత్రి వాకటి శ్రీహరి ని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజా




ప్రతినిధులు ఘనంగా శాలువాతో సన్మానించారు...తదనంతరం ములుగు రోడ్ లోని విజయ డైరీ యూనిట్ను సందర్శించి ఉత్పత్తులను పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు...అదేవిధంగా హన్మకొండ ఐ డి ఓ సి ప్రాంగణంలోని విజయ డైరీ షాప్ను రిబ్బన్ కట్ చేసే ప్రారంభించిన మంత్రి శ్రీహరి...యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రేపల్లె రంగనాథ్ జన్మదిన సందర్భంగా వారి నివాసానికి ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:క్రీడారంగ బలోపేతంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.ఓరుగల్లులో క్రీడారంగ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వర్ధన్నపేట నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలని కోరగా మంజూరు చేస్తానని మంత్రి చెప్పారని, మంత్రి శ్రీహరికి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే అన్నారు..తాను చిన్నప్పుడు ఇదే స్టేడియంలో హాకీ ఆడే వాడినని, స్టేడియం కి వస్తే తన బాల్య జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని, వరంగల్ నుంచి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఎన్నో పథకాలు సాధించారని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని



పెంపొందిస్తాయని ఎమ్మెల్యే అన్నారు...నేటి సమాజంలోని యువత చెడు వ్యసనాలకు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ విద్య, క్రీడల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నారు...పారా అథ్లెట్ దీప్తి జీవాంజీకి 500 గజాల స్థలం వెంటనే కేటాయించి క్రీడాకారులను ప్రోత్సహించేలా చూడాలని మంత్రి వాకిటి శ్రీహరిని ఎమ్మెల్యే కోరారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో–ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, రాష్ట్ర క్రీడల శాఖ విసి అండ్ ఎం డి సుమ బాలదేవి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఇతర క్రీడా శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రీడా పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి

రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

విజయ డెయిరీ ని సందర్శించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి,

ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండలోని విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ డెయిరీని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ లో ప్రస్తుతం వినియోగిస్తున్న మిషనరీని మంత్రి పరిశీలించారు. మిషనరీ గురించి వివరాలను అధికారులు మంత్రి కి వివరించారు. డెయిరీలోని ల్యాబోరేటరీ, కోల్డ్ రూమ్, మిల్క్ ప్యాకింగ్ విభాగం, ప్రాసెసింగ్ యూనిట్, తదితర విభాగాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డెయిరీని 1969లో ప్రారంభించారని, 15వేల లీటర్ల సామర్థ్యంతో డెయిరీ నడుస్తుందని, డెయిరీ ని ఆధునిక టెక్నాలజీతో ఒక లక్ష సామర్థ్యంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేలు, అధికారులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రథమ ప్రాధాన్యం కింద డెయిరీని అభివృద్ధి చేసేందుకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి డెయిరీ అభివృద్ధి విషయమై సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) సమర్పించాలని కలెక్టర్ను సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రతినిధులతో మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.విజయ డెయిరీ ఔట్ లెట్ ను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరిహనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో విజయ డెయిరీ ఔట్ లెట్ ను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విజయ్ డైరీ ఉత్పత్తుల పరిశీలించి, ఉత్పత్తులను మంత్రి కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కరాటే పోటీలలో అభ్యాస విద్యార్థుల ప్రతిభ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)5వ ఓపెన్ స్టేట్ లెవెల్ కరాటే,కుంగ్ ఫు టోర్నమెంట్ లు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన అభ్యాస పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ గుమాస ప్రవీణ్ మాట్లాడుతు సిసిసి నస్పూర్ సింగరేణి కళావేదికలో ఆదివారం కోల్డ్ బెల్ట్ ఏరియా కరాటే,కుంగ్ ఫు ఆర్గనైజర్ వెంకటేష్ ఆధ్వర్యంలో 5వ రాష్ట్ర స్థాయి కరాటే,కుంగ్ ఫు టోర్నమెంట్ జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదండరాం హాజరయ్యారని తెలిపారు.తమ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా,క్రీడల్లోను రాణిస్తారని,విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీయడంలో తమ పాఠశాల ముందంజలో ఉంటుందని,ప్రతి రంగంలోను విద్యార్థులను ప్రోత్సహిస్తు ముందు వరసలో ఉండే విధంగా కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ పోటీల్లో 20మంది గోల్డ్,10మంది సిల్వర్,4గురు బ్రాంజ్ మెడల్స్ సాధించారని,వారికి యాజమాన్యం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,కరాటే మాస్టర్ మల్లెపెల్లి జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాన్ పల్లికి భారీవరం .46 కోట్ల ఎ టి సి ట్రైనింగ్ సెంటర్ మంజూరు.

జడ్చర్ల నియోజకవర్గానికి ఇప్పటివరకు రూ.200 కోట్ల ఆర్ అండ్ బి రోడ్ల మంజూరు.ప్రజా ప్రభుత్వం లోనే వేగవంతమైన అభివృద్ధి.22 సబ్ స్టేషన్లు. 132 కే వి సబ్ స్టేషన్ ఆమోదం. గ్రామానికి 15 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు. వచ్చే సంవత్సరం మరిన్ని ఇల్లు ఇచ్చే హామీ. ఈద్గాన్ పల్లిలో ఇందిరమ్మ ఇల్లు. 26 లక్షలతో సిసి రోడ్లు పనులను ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.



జడ్చర్ల నవంబర్ 16 లోకల్ గైడ్. జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని ఈద్గానపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇల్లు మరియు రూ. 26 లక్షల వ్యాయంతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం రోజు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ. నిరుపేదల గృహ కలలను నిజం చేయడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సిద్ధాంతంతో ఈద్గాన్పల్లిలో 15 ఇంద్రమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే సంవత్సరం గ్రామంలో మరిన్ని ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రభుత్వ స్థాయిలో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఆమోదం పొందినట్లు వివరించారు. గ్రామానికి 46 కోట్ల రూపాయల వ్యాయంతో ఏ టి సి ట్రైనింగ్ సెంటర్ మంజూరు కావడం గ్రామ అభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తుంది అని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి విషయాన్ని ప్రస్తావిస్తూ ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్ల విలువైన ఆర్ అండ్ బి రోడ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి 35 సబ్ స్టేషన్ లో మాత్రమే మంజూరు అయితే. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 22 సబ్ స్టేషన్ లతోపాటు ఒక 132 కే వి సబ్ స్టేషన్ మంజూరు కావడం అభివృద్ధి పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అనే వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు. అధికారులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మీడియా బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

పత్రికారంగం ప్రజాస్వామ్యానికి అర్థం పట్టే వేదిక. ఎమ్మెల్యే వ్యాఖ్యలు.

జడ్చర్లలో కొత్త ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.



జడ్చర్ల నవంబర్ 16 లోకల్ గైడ్. జడ్చర్ల కేంద్రంలో నూతనంగా స్థాపించబడిన ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం రోజు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ను ఘనంగా ప్రారంభించి జర్నలిజం రంగానికి సంబంధించిన పలు అంశాలపై విలువైన సూచనలు చేశారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత ముఖ్యమని. సమాజ అభివృద్ధికి పత్రికా రంగం మరింత బలపడడానికి ప్రభుత్వముగా అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. నిజానిజాలు ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు అపారమైన సేవలు అందిస్తున్నారని. వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. జడ్చర్లలో ప్రెస్ క్లబ్ ఏర్పడటం పత్రికా రంగానికి కొత్త దిశను చూపుతుందని. జర్నలిస్టులు కలిసి పని చేసేందుకు ఇది ఒక వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు. ప్రజాసమస్యలు పారదర్శకంగా వెలుగులోకి రావడంలో మీడియా కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పత్రిక. మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు. ప్రజా ప్రతినిధులు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జడ్చర్లలో బీసీ సామాజిక న్యా య ధర్మదీక్షకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మద్దతు.

బీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుంది.

బిసి హక్కుల పోరాటానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సంతకం ద్వారా సంఘీభావం.



జడ్చర్ల నవంబర్ 16 లోకల్ గైడ్. జడ్చర్ల కేంద్రంలోని బీసీ జాగృతి సేవ మరియు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక న్యాయ ధర్మదీక్ష కార్యక్రమంలో ఆదివారం రోజు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనురుద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల కోసం చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్వయంగా సంతకం చేసి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ. బీసీ వర్గాల సామాజిక న్యాయం కోసం చేపట్టిన ఈ ధర్మదీక్ష ఎంతో సమూచితమైనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీసీలకు సమాన అవకాశాలు. న్యాయం. రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుదల. ప్రభుత్వంలో సముచిత భాగస్వామ్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీసీ జాగృతి సేన బిసి జేఏసీ చేస్తున్న అవగాహన కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి దోహం



చేస్తాయి అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు. జాగృతి సేవా ప్రతినిధులు. యువకులు. కాంగ్రెస్ నాయకులు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతలో క్రమశిక్షణ- ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే మార్షల్ ఆర్ట్స్ కు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రోత్సాహం.

భవ్యంగా జరిగిన కరాటే లీగ్ 2025 కు ముఖ్యఅతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.





జడ్చర్ల నవంబర్ 16 లోకల్ గైడ్. జడ్చర్ల కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ కరాటే లీగ్ 2025 కార్యక్రమానికి ఆదివారము రోజు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కరాటే లీగ్ను ప్రారంభించారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ. సంస్థలు నిర్వహిస్తున్న ఇలా యువత సామర్థ్యాలను వెలికి తీసే క్రీడా కార్యక్రమాలు. ముఖ్యంగా మార్షల్ ఆర్ట్స్ వంటి శారీరక. మానసిక శక్తిని పెంపొందించే శిక్షణలు విద్యార్థులకు ఎంతో అవసరమని అన్నారు. కరాటే యువతతో ఆత్మవిశ్వాసం. క్రమశిక్షణ. స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించే శక్తివంతమైన క్రీడా అని చెప్పారు. ప్రజా ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి సమగ్ర ప్రోత్సాహం అందిస్తున్నామని. ప్రతి ప్రతిభను గుర్తించి ముందుకు తేవడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జడ్చర్లలో క్రీడా మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి యువతకు మంచి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పాత్రికేయ మిత్రుల పాత్ర చాలా గొప్పది. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి.

## పాత్రికేయులను శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేత.



జడ్చర్ల నవంబర్ 16 లోకల్ గైడ్. జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్ లో ఏర్పాటుచేసిన గోనయో ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాత్రికేయులను జాతీయ పత్రికా దినోత్సవం నవంబర్ 16న పురస్కరించుకొని శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేసిన మాజీమంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. ప్రజలకు. ప్రభుత్వాలకు వారధిగా ఉద్యమాలకు వెన్నుదన్నుగా ఉండి నడిపిస్తూ సమాజంలో మార్గదర్శకులుగా నిలుస్తూ నిజాలను నిర్భయంగా రాస్తూ పోర్త్ ఎస్టేట్ గా ప్రజా గళాన్ని తమ గళంతో వినిపిస్తున్న వివిధ పత్రికలు. చానెళ్లు. డిజిటల్ మీడియాతో పనిచేస్తున్న పాత్రికేయ మిత్రుల పాత్ర చాలా గొప్పది అన్నారు. సమాజంలో సోషల్ మీడియా విస్తృతంగా నడుస్తున్న తరుణంలోనూ మీడియా ద్వారానే ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న పాత్రికేయులందరి సేవలను ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా గుర్తించి వారి మనుగడను కాపాడుతూ రాత్రింబవళ్లు సమాజ హితం కోసం పనిచేస్తున్న పాత్రికేయుల కుటుంబాలను ప్రభుత్వాలు పాలకులు ఆదుకుని అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి. శ్రీ రంగనాయక స్వామి దేవాలయ అధ్యక్షులు కాల్వరామిరెడ్డి. మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య. కౌన్సిలర్ నందకిషోర్. భీమ్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. మరియు నిర్వాహకులు. విలేకరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డ పెళ్లికి హార్దిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



జడ్చర్ల నవంబర్ 16 లోకల్ గైడ్. జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన ఆవ వెంకటేష్ కూతురు జ్ఞానేశ్వరి వివాహానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మోటే శ్రీశైలం. ఆవ రాములు. ఆవ మల్లయ్య, గ్రామస్తులు, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## . యుగంలో కూడా కులహత్యలా???

ప్రేమిస్తే దళిత యువకులను చంపే రాక్షసత్వం ఎప్పటి వరకు?"

రాజశేఖర్ హత్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ యువ నాయకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్..



( లోకల్ గైడ్ షాద్ నగర్ )దళిత యువకులు ప్రేమిస్తే చంపే రాక్షసత్వం ఇంకా ఈ కాలంలో కొనసాగడం తీవ్ర దుర్మార్గం! యుగం వచ్చిందంటే మనసులు మారినట్టా? కులం పేరుతో ప్రాణాలు తీయడం మానవత్వానికి మచ్చ!" అంటూ బీజేపీ యువ నాయకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ఖండించారు.ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ దళితులంటే ఎందుకు ఈ చిన్నచూపు? ప్రేమించడం నేరమా? కుల అహంకారం వల్ల రాజశేఖర్ను దారుణంగా హత్య చేసి, శరీరాన్ని కాల్చివేయడం అమానుషం. ఇలా మనుషుల ప్రాణాల్ని బలిచేసే క్రూరత్వం సమాజంలో అసలు చోటు ఉండకూడదు. "ఈ కేసులో నిందితులపై చట్టం ప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలి. దళిత యువకుడిని హత్య చేసిన వారు ఎంత దారుణంగా ప్రవర్తించారో, అంతే కఠినంగా శిక్ష పడాలి. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరగాలి."ఇలాంటి సంఘటనలు మనం ఏ దిశగా వెళ్తున్నామో ఆలోచింపజేస్తున్నాయి. కులవివక్ష మన సమాజాన్ని ఎంత దెబ్బతీస్తుందో ప్రతి ఒక్కరు గ్రహించాలి. మనసులు మారితేనే సమాజం మారుతుంది. ఈ సంఘటనపై మేము దళిత సమాజంతో నిలబడి ఉన్నాము" అని పేర్కొన్నారు.

## బుడోఖాన్ కరాటే విద్యార్థుల ప్రతిభ పలు మెడల్ సాధించిన విద్యార్థులు అభినందించిన మాస్టర్ సాయినాథ్ యాదవ్




( లోకల్ గైడ్ షాద్ నగర్ )మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో జరిగిన మార్షల్ ఆర్ట్స్ కరాటే లీగ్ 2025 సీజన్ వన్ టోర్నమెంట్లు షాద్నగర్ పట్టణానికి చెందిన యాదవ్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్ కు చెందిన విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. వివిధ కేటగిరిలో పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి మెడల్స్ ను గెలుపొందారు. రిత్విక రెడ్డి అద్వైత మరియు రక్షిత్ కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగా కుమ్మిట్టి విభాగంలో అభిజిత్ గోల్డ్ మెడల్స్ సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ మరియు టోర్నమెంట్ నిర్వాకులు రవి నాయక్ విద్యార్థులకు మెడల్ సర్టిఫికెట్ అందించారు.

## ఇద్దరు సైబర్ మోసగాళ్లు అరెస్ట్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్ కేసులో 76.50లక్షల పెట్టుబడి మోసం చేసిన మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు కాగజ్ నగర్ డిఎస్పి వాహిదుద్దిన్ తెలిపారు.ఆదివారం కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు.డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం వాట్సాప్ ట్రేడింగ్ మోసాలకు పాల్పడుతున్న నిందితుల రహస్యాలు చేదించి పూణే,అహ్మదాబాద్ నగరాలలో అరెస్టు చేసినట్లు తెలిపారు.గత మే నెలలో 22నుండి జూన్17వరకు కాగజ్నగర్ టౌన్ పరిధిలో గుర్తు తెలియని మోసగాళ్లు వాట్సాప్ గ్రూపులు సృష్టించి,ఓ బాధితురాలిని పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించారు.ఫేక్ ట్రేడింగ్ స్క్రీన్షాట్లు,తప్పుడు హామీలతో బాధితురాలిని తప్పుదారి పట్టించి,వివిధ బ్యాంకు ఖాతాలకు మొత్తం 76లక్షల 50వేల రూపాయలు జమ చేయించారు.తరువాత మోసగాళ్లు బాధితురాలిని గ్రూపుల నుండి తొలగించి,మొత్తం గ్రూపు సమాచారాన్ని కూడా డిలీట్ చేసారు.బాధితురాలు కాగజ్నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా టౌన్ సిఐ కె ప్రేం కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో బాగంగా ఇంతకు ముందే ఎ1,ఎ2 లను అరెస్ట్ చేయగా,వారి ఇచ్చిన వివరాల ఆధారంగా ఇతర నిందితులను గుర్తించామని తెలిపారు.పూణే కు చెందిన సంతోష్ కుశాల్ చంద్ అనే వ్యక్తి బ్యాంక్ లోన్ లు ఇప్పిస్తుంటాడని,అందువల్ల బ్యాంక్ అకౌంటు హోల్డర్స్ తో పరిచయాలు ఎక్కువగా ఉండటం వల్ల వాళ్ళతో మాట్లాడి వారిని ఒప్పించడానికి మధ్యవర్తిగా ఉండి,హర్షత్ టపాడియా,ధనాజీ లతో కలిసి సైబర్ మోసాలు చేయాలనే యత్నంలో మేధా దేశ్పాండే పేరుతో అక్సిస్ బ్యాంక్లో ఖాతా తెరిపించి మోసపూరిత స్టాక్ ట్రేడింగ్ లావాదేవీలు జరిపినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు.మరో నిందితుడు గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ కు చెందిన పటేల్ దవల్ కుమార్ జయ్ పటేల్,అశోక్ కుమార్,జిగర్ పటేల్లతో కలిసి సోమనాథ్ ఎంటర్ప్రైజెస్ పేరిట నకిలీ వ్యాపార పత్రాలు,ఫోటోలు సృష్టించి,ఆక్సిస్ బ్యాంకు సేవింగ్స్ అకౌంట్,బంధన్ బ్యాంకులలో కరెంట్ అకౌంట్ తెరిపించి వాటిని మోసపూరిత లావాదేవీల కోసం ఉపయోగించినట్లు తెలిపారు.నిందితులను పట్టుకునేందుకు కృషి చేసిన కాగజ్ నగర్ టౌన్ ఎస్ఐ లు సుధాకర్,ప్రశాంత్,యాదగిరి సిబ్బంది సంపత్,నౌషాద్,రవిచంద్ర,పఠాన్ శమీనబీ లను డిఎస్పి అభినందించారు.

## బీసీ రిజర్వేషన్ల సవరణ చెయ్యకుండ స్థానిక ఎన్నికలకు వెళ్ళితే రాష్టంలో అగ్గి రాజేస్తాం

బీసీ బిల్లుకు బిజేపీ మద్దత్తు ఇవ్వకుంటే జూబ్లీహిల్స్ ఫలితాలే పునరావృతం

హన్మకొండలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమం లో వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్... వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి అమరు వీరుల స్థూపం వరకు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ సోషల్ జస్టిస్" కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ర్యాలీకి రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగానే రిజర్వేషన్ల సాధన ప్రక్కన పెట్టి పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ల తో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళుతాం అనడం ద్వారా కాంగ్రెస్ అసలు రంగు బయట పడిందని అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించకుండా రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీ కి పుట్టగతులు ఉండవని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీ కి తీసుకెళ్ళి ఉద్యమించాలని అన్నారు. అలాగే కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అనుకూలంగా స్పందించి రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీజేపీ పార్టీ కి జూబ్లీహిల్స్ ఫలితలే పునరావృతం అవ్వుతాయి అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ విజయం కాదని, అది ముమ్మాటికీ బీసీల విజయమే అని అన్నారు. రాష్ట్రము లో బీసీల్లో చైతన్యం వచ్చిందని, ఏ పార్టీ అయ్యేతే బీసీలను విస్మరిస్తాయే ఆ పార్టీకి తప్పకుండ గుణపాఠం చెప్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలో పోటీ ప్రధాన పార్టీల మధ్య ఉండదని, బీసీ వర్సెస్ ఓసీల మధ్య నే ఉంటుంది అని అన్నారు.ఆదివారం జరిగిన ర్యాలీలో బీసీ జేఏసీ నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్, బోనగాని యాదగిరి గౌడ్, షైన్ కుమార్ యాదవ్, డాక్టర్ చిర్ర రాజు గౌడ్, డాక్టర్ సంగాని మల్లేశ్వర్, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజ దేవి, బచ్చు ఆనందం, అరేగంటి నాగరాజు, భీమగాని యాదగిరి, ఐలి చంద్రమౌళి, వల్లల జగన్, పెరుమాండ్ల అనిల్, తుపాకుల రవి పంజల మధు, కోలా ప్రతాప్, తెల్ల సుగుణ, కిషోర్, చాగంటి రమేష్, హైమావతి, మౌనిక, ప్రమోద, మానస తదితరులు పాల్గొన్నారు

## భలే.. కృష్ణుడి కమనీయ గానాల విందు.. ఆద్యంతం భలే పసందు..!




అలరించిన సూపర్ స్టార్ కృష్ణ పాటల గానామృతం..

ప్రత్యేకంగా నిలిచిన గాయనీ గాయకుల పాటలు..

శ్రీ సరస్వతి కళాపీఠం ఆధ్వర్యంలో కార్యక్రమం..

సూపర్ స్టార్ కృష్ణకు ఘన నివాళి..

ముఖ్య అతిథులుగా ఎండి ఖాదర్ గోరి, దిడ్డి రాంబాబు, ప్రొడ్యూసర్ సిరాజ్, కృష్ణ అభిమానులు

ఎస్.ఎస్.కే.పి అధినేత్రి మధిర రోజా తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం..

డొక్కా సీతమ్మ సినిమాలో "రోజా మదిర"కు పాట పాడే అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్స్ సిరాజ్, ఖాదర్ గోరి

( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఘుణా ఘన సుందరా అంటూ భక్తిపారవశ్యంలో ముంచెత్తారు.. నమస్తే సుస్వాగతం.. అంటూ అభిమానులను ఆహ్వానించారు.. విశాల గగనంలో చందమామను చూస్తూ.. చుక్కల తోటలో విహరింప చేశారు.. చాంగు భళా బాగుంది కదా తమ జోరు.. అంటూ అభిమానులు మెచ్చేలా.. వందనాలు.. వందనాలు అంటూ ప్రేక్షకులు చప్పట్లు కొట్టేలా సాగిన సూపర్ స్టార్ "భలే కృష్ణుడి" గానామృతం ఆద్యంతం కన్నుల విందు చేసింది.. శ్రీ సరస్వతి కళాపీఠం (ఎస్.ఎస్.కే.పి) ఆధ్వర్యంలో నిర్వాహకులు ఈలపాట గాన కోకిల రోజా మధిర, ఎంవిజీవి రావు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్, నట శేఖర్ కృష్ణ సినిమాలోని అద్భుతమైన పాటలను కళాకారులు ఆవిష్కరించారు. ప్రముఖ ఈల గాయనీయమని రోజా మధిర, చిన్నతనం నుండి సూపర్ స్టార్ కృష్ణ గారు అంటే తనకు ఎంతో అభిమానం అని, ఆయన పాటలు ఎన్నిసార్లు విన్న పరవశించి పోతుంటానని అన్నారు. కృష్ణ 3వ వర్ధంతిని పురస్కరించుకొని ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. హీరో కృష్ణ పాటలను ఆలపించిన ప్రతి ఒక్కరిని ఆయన మనస్పూర్తిగా అభినందించారు. శ్రీ సరస్వతి కళాక్షేత్రం నిర్వాహకురాలు త్రిబుల్ ఆర్ఎం లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముందుగా సూపర్ స్టార్ కృష్ణకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



కళాకారుడు, గాయకుడు జర్నలిస్టు ఎం.డి ఖాజాపాషా (కేపీ)తోపాటు రత్న కుమారి, రమణి, మాధవి, శ్రీరాణి, చందన, జనశ్రీ రెడ్డి, రామానంద, ప్రసాద్, కృష్ణ విహారి, మోహన్, ప్రణయ్, చిరంజీవి, క్రాంతి, ప్రేమ్ రాజ్, ట్రాక్ సుదర్శన్ తదితరులు ఆలపించిన పాటలు ఎంతగానో అలరించాయి. ముందుగా సూపర్ స్టార్ కృష్ణకు నివాళులు అర్పించిన ముఖ్య, విశిష్ట అతిథులు కృష్ణ మహేష్ ప్రజా సేన ఆల్ ఇండియా అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి, మరో సీనియర్ అభిమాని మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు, డొక్కా సీతమ్మ సినీ ప్రొడ్యూసర్ సిరాజ్, పద్మాలయ స్టూడియో పిఆర్ఓ శర్మ, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు భావనారాయణ, విశిష్ఠాధితులు పరుచూరి విజయలక్ష్మి, విదుషిమని ప్రసూన ఇంకా హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల నుండి కృష్ణ ముఖ్యమైన అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సినీ రంగానికి సూపర్ స్టార్ కృష్ణ ఆయన చేసిన సేవలను, సినీ రంగంలో ఆయన సాహసాలను కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆల్ ఇండియా కృష్ణ ప్రజాసేన అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి మాట్లాడుతూ

### ఈ పాటలూ.. పంచామృతమే..

హీరో కృష్ణ గారి పాటలు మాత్రమే కాకుండా ఇతర పాటలతో కూడా కెపి అలరించారు. ఇతర గాయని మణులు కూడా ఆయా పాటలకు తమ గాత్రాన్ని అందించారు. శ్రీరాణి కలిపి పాడిన సూపర్ స్టార్ కృష్ణ పాటలు ఎంతగానో అలరించాయి. గాయని గాయకులు అనేక పాటలు పాడి ఆకట్టుకున్నారు. అదేవిధంగా సోలోగా ముద్దమందారం సినిమాలోని ముద్దుకే ముద్దొచ్చే మందారం.. అనురాగ దేవత నీవే, నవ్వుతూ బతకాలి రా తమ్ముడు పాటలతో పాటు ప్రసాద్ పాడిన నా పేరు బికారి, వంటి పాటల ద్వారా ఆకట్టుకున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు సినీ రంగానికి సేవలు అందించి ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన సూపర్ స్టార్ కృష్ణకు గాన కళాకారులంతా కలిసి ఆయన పాటల రూపంలో ఇచ్చిన ఘన నివాళి ఓ మధురానుభూతిగా మిగిలిపోతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

### డొక్కా సీతమ్మలో రోజా మధిరకు ఛాన్స్

కార్యక్రమానికి హాజరైన డొక్కా సీతమ్మ సినిమా ప్రొడ్యూసర్స్ సిరాజ్, ఎండి ఖాదర్ గోరిలు రోజా మధిరకు ఒక పాట పాడే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు కార్యక్రమంలో ప్రకటించారు. సూపర్ స్టార్ కృష్ణ గారి పాటలను ఎంతో అద్వితీయంగా పాడి ఆయనకు అంకితం చేయడం వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకోవడం ఎంతగానో నచ్చిందని శ్రీ సరస్వతి కళా పీఠం నిర్వాహకులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడు శ్రీ సరస్వతి కళా పీఠానికి కృష్ణ మహేష్ ప్రజాసేన సంఘం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. తమ నిర్మిస్తున్న డొక్కా సీతమ్మ సినిమాలో రోజా మదిరకు ఒక పాట పాడే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టు కేపీకి, రోజా మధిరకు రాబోయే తదుపరి చిత్రాలలో నటనకు అవకాశం కల్పిస్తామని తెలిపారు.

### పాటల పూతోటలో ఎస్.ఎస్.కే.పి బృందం..

ఏ పాట పాడిన తన అద్భుతమైన గానంతో అలరించడం గాయని గాయకుల ప్రత్యేకత. అలాంటిది ఎంతగానో ప్రజలు అభిమానించే సూపర్ స్టార్ కృష్ణ పాటలు అంటే ఇంకా వేరే చెప్పాలా.. ప్రతి పాటతో తమదైన శైలిలో మ్యాజిక్ పై గాన బృందంతో కలిసి అభిమానులను అలరించారు. కార్యక్రమంలో భాగంగా అందరూ ఎంచుకున్న పాటలు కూడా కృష్ణ కెరియర్ లోనే ఆల్ టైం హిట్స్. ముందుగా భక్తతుకారం సినిమాలోని ఘుణా ఘన సుందర భక్తి పాటతో మొదలుపెట్టిన తరువాత కిరాయి కోటిగాడు సినిమాలోని నమస్తే సుస్వాగతం పాటతో హీరో కృష్ణ పాటలకు శ్రీకారం చుట్టారు. గాయని రోజాతో కలిసి ఈ పాటను ఆలపించారు. ఇక తర్వాత మహాబలుడు సినిమాలోని విశాల గగనంలో చందమామ పాటను గాయని రత్న కుమారితో కలిసి ఆలపించారు. గాయని మాధవి తో కలిసి కురుక్షేత్రం సినిమాలోని మ్రోగింది కళ్యాణ వీణ, పచ్చని కాపురం సినిమాలోని వెన్నెలైనా చీకటైనా.. చుట్టాలున్నారు జాగ్రత్త సినిమాలోని రెక్కలు తొడిగి రెపరెపలాడి.. నెంబర్ వన్ సినిమాలోని సాంగ్ చాంగ్ భళా బాగుంది కదా తమ జోరు.. ఏజెంట్ గోపి చిత్రంలోని హంస భలే రామచిలక ఓలమ్మి.. మాటలతో ఆకట్టుకున్నారు. శ్రీరాణితో కలిసి చుక్కల తోటలో ఎక్కడున్నావో పాటతో పాటు సింహాసనం చిత్రంలోని వాహ్వా నీ యవ్వనం.. ప్రజారాజ్యం చిత్రంలోని గోపాలుడు వస్తే గోపెమ్మ నవ్వే.. వంటి పాటలు పాడారు.. ఆకాశంలో ఒక తార రోజా మధిరతో పాడగా అదే విధంగా ఇలా గానంతో అన్నదమ్ముల సవాల్ నాకోసమే నీవున్నది పాట అలరించారు. ఇక సోలోగా కుమార రాజా సినిమాలోని అనురాగ దేవత నీవే.. మాయదారి మల్లిగాడు సినిమాలోని నవ్వుతూ బ్రతకాలి రా.. పాటలతో దుమ్మురేపారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి కళా పీఠం తరఫున ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు అదేవిధంగా గాయని గాయకులకు ఎండి ఖాదర్ గోరి ప్రత్యేక సన్మానాలు చేసి అభినందించారు..

## సత్తుపల్లి లో కార్తీక మాసం వన సమారాధనలకు హాజరైన....
## రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...



సత్తుపల్లి ఆరీ సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌరి గూడెం రాఘవేడి కళాశాల ఆవరణము నందు ఏర్పాటుచేసిన రెడ్డి వారి కార్తీక మాస వన సమారాధన కు, వాణి గురుకుల విద్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య సంఘం కార్తీక మాస వన సమారాధనకు, ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన రజక సోదరుల “ కార్తీక మాస వన సమారాధన “ కార్యక్రమాల్లో రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా ఒకే కుటుంబం మాదిరిగా ఏర్పడి కార్తీకమాస వనభోజనాలు చేయటం చాలా సంతోషదాయకమని అన్నారు, అనంతరం పలు కుల సంఘాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ విజయకుమార్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి ఛైర్మన్ దోమ ఆనంద్, రెడ్డి సోదరులు, ఆర్యవైశ్య సోదరులు, రజక సోదరులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, కమల్ పాషా, సుబ్బారెడ్డి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా,పద్మ జ్యోతి, కంటే నాగలక్ష్మి, మాజీ కౌన్సిలర్స్, మహిళా, యూత్, నాయకులు, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## మడుపల్లి గ్రామంలో విజయవంతమైన
## కె.వి.ఆర్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం....

### కె.వి.ర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పటల్ నందు

### 24 గంటలు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యులు ఉంటారు -కోటా రాంబాబు....



మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంలో కె.వి.ర్ జనరల్ ఎమర్జెన్సీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనదని నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డా. కోట రాంబాబు తెలిపారు. జనరల్ సర్జరీ విభాగం నుండి “డా.కోట రాంబాబు”, స్త్రీ ప్రసూతి శస్త్ర చికిత్స, ఇన్ఫెర్టిలిటీ నిపుణురాలు “డా. హర్షిత”, జనరల్ మెడిసిన్ విభాగం నుండి “డా. పి. ఉమా శంకర్” వైద్యసేవలు అందించగా గర్భిణీ స్త్రీలు, వివిధ సమస్యలతో బాధపడుతున్న మహిళలు, బీపీ మరియు షుగర్ వ్యాధిగ్రస్తులు దాదాపు 20 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవ వినియోగించుకున్నారు అని తెలిపారు అవసరమైన వారందరికీ ఉచితంగా పొట్ట స్కానింగ్ మరియు ఈసీజీ రక్త పరీక్షల్లో చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా కె.వి.ఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పటల్ నందు 24 గంటలు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యులు అందుబాటులో ఉంటున్నారని వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు కోరారు.ఈ వైద్య శిబిరంలో శీలం వీర వెంకటరెడ్డి, వేల్పుల బుజ్జి, ఐలూరు ఉమామహేశ్వర్ రెడ్డి, కంభం శివకృష్ణ, విజయ్, రాజారావు, దేవా తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను
## ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి బానోతు కొండ....



బోనకల్ మండల కేంద్రంలోని గిరిజన కాలనీలో వెంకటేశ్వర్లు - బాలమ్మ ల వివాహం జరిగి ఆదివారం రిసెప్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోతు కొండ హాజరయ్యి శివ - తిరుపతమ్మ దంపతులను ఆశీర్వదించారు. సందర్భంగా కొండ మాట్లాడుతూ,నూతనంగా పెళ్లి అయిన జంట కొత్త జీవితానికి ఆహ్వాన పలుకుతూ ప్రేమానురాగాలతో జీవించాలని, కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి సంసార జీవితాన్ని చక్కగా ముందుకు కొనసాగించాలని సూచించారు. నూతన వధూవరును ఆశీర్వదించిన వారిలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గూగులోత్ నాగేశ్వరావు, మూవీ ,టీవీ ఆర్టిస్ట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్, యోగి శ్రీనివాస్, గోపి నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల
## నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్



చేవెళ్ల : చేవెళ్ల మండలం కందవాడ గ్రామానికి చెందిన వడ్ల రాములు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వడ్ల రాములు కుటుంబానికి సుసంపన్నమైన జీవితం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మొయినాబాద్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య , కేశపల్లి మాజీ ఎంపీటీసీ లక్ష్మీ మల్లారెడ్డి , మాజీ సర్పంచ్ సాయి రెడ్డి, యాసబ్, రాఘవేందర్, ఎర్ర. రామచంద్రయ్య, వడ్ల మల్లేష్, వడ్ల మాధవ్, ఆర్. పెంటయ్య, ఎం.డి. మోషన్, వడ్ల నర్సింలు, వడ్ల శ్రీశైలం, సిహెచ్. చంద్రయ్య తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంపై దాడి ఖండించిన..
## వైసీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్...



తుగ్గలి హిందూపురంలో వైసీపీ కార్యాలయం పై టీడీపీ గుండాలు చేసిన దాడి అత్యంత హేయమైన చర్య అని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ పేర్కొన్నారు.టీడీపీ గుండాలు దాడి చేసిన హిందూపురం వైసీపీ కార్యాలయాన్ని దాడిచేయడం సరి కాదని టిడిపి నాయకులకు సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.వైసీపీ కార్యాలయం పై టీడీపీ గూండాలు దారుణంగా దాడి చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు పోలీసులు తమ విధులను సరిగా నిర్వర్తించడం లేదు.వేణు రెడ్డి ఏం తప్పు మాట్లాడారో చెప్పండి? అని ప్రశ్నించారు.హిందూపురం సమన్వయకర్త దీపిక, వేణురెడ్డి, నాయకులకు కార్యకర్తలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని అనంతపురం జిల్లా వైసీపీ కార్యకర్తలకు కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ భరోసా ఇచ్చారు...

## తాడపత్రి గడ్డపై
## జైభీమ్ రావ్ భారత్ పార్టీ జెండా ఎగరేస్తాం..

### జైభీమ్ రావ్ భారత్ పార్టీలోకి చేరిన నూతనోత్సాహం.

### తాడిపత్రి నియోజకవర్గం అధ్యక్షులు చుట్టా ప్రసాద్.



అనంతపురంజైభీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ ఆదేశాల మేరకు, ఈరోజు తాడిపత్రి నియోజకవర్గంలో పార్టీలోకి నూతన సభ్యుల ఆహ్వాన కార్యక్రమం ఘనంగా జరిగింది. తాడపత్రి నియోజకవర్గం ఇంచార్జ్ చుట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, దాదాపు 10 మంది యువకులు, జైభీమ్ రావ్ భారత్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చుట్టా ప్రసాద్ వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.సమాజ సేవకు అంకితభావంతో పనిచేయాలినూతనంగా చేరిన సభ్యులను ఉద్దేశించి నియోజకవర్గం ఇంచార్జ్ చుట్టా ప్రసాద్ మాట్లాడుతూ...జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ దిశానిర్దేశంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణే జైభీమ్ రావ్ భారత్ పార్టీ లక్ష్యమని, జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్. ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పార్టీలో చేరిన యువకులు ఇకపై జైభీమ్ రావ్ భారత్ పార్టీ భావజాలాన్ని, లక్ష్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు.నూతన సభ్యులు మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి, సామాజిక న్యాయ సాధనకు తమ వంతు కృషి చేస్తామని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి పాటుపడతామని ప్రతిన పూనారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఈ చేరికలు పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాయని నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చుట్టా ప్రసాద్ తాడిపత్రి నియోజకవర్గం అధ్యక్షులు, దిద్దే కుంటే రమేష్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి, శ్యాంబాబు కరుణాకర్, ఈశ్వర్ రెడ్డి, విష్ణు,, వీరాఅంజనేయులు. బాలకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే
## మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### టిడిపి యువ నాయకులు కోటేష్ గౌడ్..



అటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నేతృత్వంలో పత్తికొండ శాసనసభ్యులు కె ఈ శ్యాం కుమార్. పత్తికొండలో అభివృద్ధి పతం లో ముందుకు దూసుకుపోతుందంటూ తెలిపారు.తెదేపా యువ నాయకులుకోటేష్ గౌడ్, మాట్లాడుతూ నాడు ఇచ్చిన మొదటి హామీ అయిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియను ఆచరణలో పెట్టడానికి అధికారంలోకి రాగానే మొదటి సంతకం చేసి, నేడు ఆ హామీ అమలు చేయడం శుభ పరిణామం అని, ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ విజేతలకు సీఎం చంద్రబాబు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మరియు మంత్రి లోకేష్ మొత్తం 15,941 మందికి డియస్సీ ఉత్సవ్ వేదికగా డీఎస్సీ నియామకపత్రాలు అందజేయడం చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించదగ్గ విషయం అని కొనియాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం కావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలి' అన్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యావంతుల సమాజంలో ఒక సెంటిమెంట్ అయ్యిందంటే దానికి కారణం డీఎస్సీ చరిత్రే చెబుతుందని,ఆ చరిత్రను కూటమి ప్రభుత్వం కొనసాగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 5.3లక్షలమంది అభ్యర్థులు మెగా డీఎస్సీ పరీక్షలకు హాజరవ్వడం జరిగింది. పూర్తి పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవడం, ఆ తర్వాత కీ, మెరిట్ జాబితాను ఆన్ లైన్ లో ప్రచురించడం, అన్ని స్థాయిలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుచేసి సమర్థవంతంగా ఫిర్యాదులను పరిష్కరించేలా చేయడం లోకేష్ చిత్తశుద్ధి, సమర్థతతోనే సాధ్యమైందని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొటేష్ గౌడ్, కొనియాడారు .

## బొంది మడుగులలో
## నూతన విద్యుత్ దీపాల కాంతులు...

### సర్పంచ్ ఎం చౌడప్ప..

### గౌరవ సలహాదారులు ఎస్. ప్రతాప్ యాదవ్..




పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ ఎం చౌడప్ప,ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర నాయక్, నేతృత్వం లో ఆదివారం నూతన విద్యుత్ బల్బులు అమర్చడం జరిగిందని వారు తెలిపారు.వారు మాట్లాడుతూ గ్రామంలోని పారిశుద్ధ్య పనులు, మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయడం, నూతన వీధిలైట్లు వేయించడం, జరిగిందని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిలోబొందిమడుగుల గ్రామం ముందుకు పోతుందని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ చొరవతో బొందిమడుగుల గ్రామాన్ని పంచాయతీని మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు.

## కార్తీక మాసం ద్వాదశి సందర్భంగా
## భగవద్గీత తరగతులు ప్రారంభం



కోసిగి మండల కేంద్రం లో గల శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో కార్తీక మాస ద్వాదశి సందర్భంగా భగవద్గీత తరగతులు భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రోత్రియ బ్రహ్మనిష్టా సరస్వతి స్వామివారు దీపప్రజ్వలన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ తరగతులను ప్రతి ఆదివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చిన్నారుల్లో ఆధ్యాత్మిక చైతన్యం, సద్బుద్ధి, సంస్కార విలువలను పెంపొందించడం, భారతీయ సాంప్రదాయ సాంస్కృతిక ఘనతను పరిచయం చేయడం వీటి ప్రధాన లక్ష్యం అని వారు పేర్కొన్నారు.తరగతులలో భగవద్గీత శ్లోకాల బోధనతో పాటు భారతీయ ఇతిహాసాల ఆధారిత నీతికథలు, భక్తిగీతాలు, భజనలు, ధ్యానం, యోగా, ఏకాగ్రత సాధన, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా అందించనున్నారు. పాల్గొనే విద్యార్థులకు శ్లోక పోటీలు, క్విజ్ కార్యక్రమాలు నిర్వహించి గుర్తింపు సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు శ్రీ గీతా మందిరం బృందం పేర్కొంది. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం, ఆలయ అధ్యక్షుడు ఇల్లూరి శ్రీనివాసులు శెట్టి, శ్యామ్ దొర, వెంకటరెడ్డి, ఎరిగేరి శ్రీనివాసులు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు .

## జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా బత్తలపల్లి
## మండల పాత్రికేయులను సన్మానిస్తున్న కళాకారుడు అంజనప్ప




- అధికారంలో ఉన్నవారిని జవాబుదారీగా ఉంచడంలో పత్రికలు కీలకపాత్ర ప్రజలకు సమాచారం అందించడంలో, అధికారంలో ఉన్నవారిని జవాబుదారీగా ఉంచడంలో పత్రికలు కీలకపాత్ర పోషిస్తాయని తేనే తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, కళాకారుడు శేషయ్యగారిపల్లి అంజినప్ప పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఫిరమిడ్ ధ్యాన కేంద్రంలో జాతీయ పత్రిక దినోత్సవంను పురస్కరించుకుని మండలంలోని పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో జరిగే మంచి, చెడులను ప్రజల ముందుకు, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో విలేకర్లు పాత్ర చాలా కీలకమైందన్నారు. జర్నలిజం కత్తి మీద సాములాంటిదన్నారు. అనంతరం మండలంలోని పాత్రికేయులకు శాలువాకప్పి, మెమొంటోనూ అందజేసి ఘనంగా సన్మానించారు. సన్మానం అందుకున్న పాత్రికేయులలో మదనాపు రామాంజనేయులు. మంజుల రాధాకృష్ణ, కప్పల హరికృష్ణ, మదనాపు కృపాకర్, మదనాపు రాజశేఖర్, జాంపుల అజయ్ చౌదరి. సాకే శ్రీనివాసులు, మాతంగి రామాంజనేయులు, సాకే వన్నూరప్ప, జాంపుల అన్వేష్ తదితరులు ఉన్నారు. మిగిలిన పాత్రికేయులు మదనాపు శ్రీనివాసులు, యర్రగుంట చెన్నకృష్ణారెడ్డి, నెట్టెం మల్లిపొర్జున, బొమ్మినేని వెంకటచౌదరి, జాస్తి నాగరాజులు అందుబాటు లేకపోయారు. ఈ కార్యక్రమంలో ద్యానమందిరం గురువు మండల నాగేంద్ర, కళాభిషేకం డైరెక్టర్ పెద్దరికం సాయి. సీకేపల్లి కన్వీనర్ బొగ్గు రవిప్రసాద్, నార్పల మండల కన్వీనర్ యం రవీంద్ర, శ్రీనివాసులు, మహేష్, మహేంద్ర తదితరులుబత్తలపల్లి పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం పై అనుమానంతో యువకుని
## ఇంటికి వెళ్లి దాడి చేసిన యువతి కుటుంబ సభ్యులు








బత్తలపల్లి మండలం దంపెట్ల గ్రామ నివాసి అయిన మల్లెల ఆదినారాయణ కూతురు మల్లెల గీత వయసు 16 సంవత్సరాలు అను అమ్మాయి నిన్నటి దినం అనగా 15 11 2025 మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయినదని ఆమె ఆచూకీ కొరకు వారి బంధువులు వెతికినప్పటికీ ఎలాంటి సమాచారం నిన్నటి దినమే బత్తలపల్లి పోలీస్ స్టేషన్ నందు బత్తలపల్లి పోలీస్ స్టేషన్ నందు మల్లెల ఆదినారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడమైనది అయితే అదే రోజు రాత్రి సుమారు 7 గంటల సమయంలో గీతా కనిపించకపోవడానికి కారణం ఈడిగ శేఖర్ కుమారుడు హరీష్ అనే అబ్బాయి పిలుచుకొని వెళ్ళినాడని అమ్మాయి తండ్రి వారి అక్కలు, వారి పెదనాన్న, పెదనాన్న కొడుకులు అందరూ కలిసి ఈడిగ శేఖర్ ఇంటి వద్దకు వెళ్లి ఇంట్లో ఉన్న భార్య భర్తలును, శేఖర్ చిన్న కొడుకు నగేష్ ను ఇష్టానుసారంగా కట్టెలతో రాడ్లతో తలలపై కొట్టగా వారికి రక్త గాయాలయి బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్ తీసుకొని రాగా అక్కడ చికిత్స పొంది మెరుగని చికిత్స నిమిత్తం నిన్నటి దినము రాత్రి అనంతపురం ప్రైవేట్ హాస్పిటల్ తీసుకుని వెళ్లారని హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఈడుగ శేఖర్ ఇచ్చిన స్టేట్మెంట్ మేరకు మల్లెల ఆదినారాయణ వారి కుటుంబ సభ్యుల పైన, మల్లెల హరిదాసు వారి కొడుకుల పైన బత్తలపల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది. ఈ గొడవ జరిగిన వెంటనే బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ గ్రామం వెళ్లి అక్కడ మరలా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ధర్మవరం టూ టన్ సీఐ రెడ్డప్ప గ్రామానికి వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించి మరల గొడవలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా
## జర్నలిస్టుల సమస్యలపై సమీక్ష..

### ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సొబ్బన రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో సమావేశం..



జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సొబ్బన రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి ప్రెస్ క్లబ్ సభ్యులంతా హాజరై పత్రికా దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తుచేసుకున్నారు.సమావేశంలో అధ్యక్షులు రాజశేఖర్ బాబు మాట్లాడుతూ – “ప్రజాస్వామ్య వ్యవస్థను నిలబెట్టే నాలుగో స్థంభం ప్రింట్ మీడియా నిజానిజాలు వెలికితీసి సమాజానికి దారిచూపే జర్నలిస్టులు ఎన్నో సవాళ్ల మధ్య పనిచేస్తున్నారు. పత్రికారంగంపై మాఫియా, ఒత్తిడులు పెరుగుతున్నా వెనక్కి తగ్గకుండా ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడం ప్రతి జర్నలిస్టు బాధ్యత” అని పేర్కొన్నారు.అలాగే ప్రస్తుతం సమాజంలో జర్నలిస్టుల స్థితిగతులు, వారు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, ప్రాణహానికీ గురయ్యే ప్రమాదాలు, ఫీల్డ్ రిపోర్టర్లకు ఎదురయ్యే సురక్షితతా లోపాలు వంటి అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. మీడియా వర్కర్లకు ప్రభుత్వాలు తగిన రక్షణ, సంక్షేమ పథకాలు అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వెలువడ్డాయి.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్‌లో సమన్వయం ప్రాధాన్యతను రాజశేఖర్ బాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు.“ప్రెస్ క్లబ్‌లో తన–మన అనే తేడాలు ఉండకూడదని అందరూ సమానంగా, ఐక్యతతో నడుచుకుంటేనే జర్నలిస్టుల గౌరవం పెరుగుతుందన్నారు. పోలవరం ప్రాంతంలో ప్రెస్ క్లబ్‌పై అధికారులకు ఆప్యాయం, కొంతమంది నాయకులకు భయం కూడా ఉందని తెలిపారు. జర్నలిస్టులపై ఎవరైనా అధికారం చూపే ప్రయత్నం చేస్తే ఇబ్బందులు కలిగించే ప్రయత్నాలు చేస్తే, ప్రెస్ క్లబ్ అటువంటి సభ్యుల వెనుక బలంగా నిలబడుతుందని రాజశేఖర్ బాబు హామీ ఇచ్చారు.అలాగే పరిపాలనా పరమైన విషయాలను ప్రస్తావిస్తూ,“జనవరి చివరి నుండి ప్రతి సభ్యుడు నెలకు సభ్యత్వ ఫీజు కట్టుకోవడం ద్వారా ప్రెస్ క్లబ్ అభివృద్ధి, నిర్వహణ కోసమే ఉపయోగపడుతుందని ఆయన సూచించారు.పత్రికా దినోత్సవ విలువలను కాపాడుతూ, వాస్తవాలను నిష్పక్షపాతంగా ప్రజలకు అందించేందుకు జర్నలిస్టులు మరింత కట్టుబడి ఉండాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దొడ్డిగర్ల సుధాకర్ రాజు, కోశాధికారి తాళ్లపూడి లక్ష్మణరావు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు కుంజం రాంబాబు, సభ్యులు కొణతాల సూర్యప్రకాశ్ రావు, ఉంగుటూరి మురళీ కృష్ణ జయవరపు ఆదిశేషు, పీతల అర్జున్ రావు, అయినపర్తి బుజ్జి, షేక్ షహేన్నా భాష, పెనుమిర్జీ శ్రీనివాసరావు, అప్పారావులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడికి కడసారి వీడ్కోలు పలికిన తలారి రంగయ్య



కళ్యాణదుర్గం ఇంచార్జ్ గోవిందు నవంబర్ 16:కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండల కేంద్రానికి చెందిన తన చిరకాల మిత్రుడు, యూనివర్సిటీ క్లాసుమేట్ జనార్ధన్ రెడ్డికి మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తలారి రంగయ్య కడసారి వీడ్కోలు పలికారు తనతో ఎంతో స్నేహంగా మెలిగిన జనార్ధన్ రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న తలారి రంగయ్య శెట్టూరు లోని వారి నివాసానికి చేరుకుని జనార్ధన్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుఈ సందర్భంగా తలారి రంగయ్య మిత్రుడితో అనుబంధాన్ని తలచుకున్నారు. జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారునివాళులు అర్పించిన వారిలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ,జడ్పీటీసీ మంజునాథ్, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప,మండలాల కన్వీనర్లు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గోళ్ళ సూరి,బూత్ కమిటీ కన్వీనర్ దొడ్ల తిప్పేస్వామి, వైసీపీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, మిద్దె సుధాకర్, టైలర్ వన్నూరుస్వామి, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## వైసీపీ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

**హిందూపురం వైసీపీ కార్యాలయాన్ని పరిశీలించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య**



గోవిందు నవంబర్ 16హిందూపురంలో వైసీపీ కార్యాలయం పై టీడీపీ గుండాలు చేసిన దాడి అత్యంత హేయమైన చర్య అని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారుటీడీపీ గుండాలు దాడి చేసిన హిందూపురం వైసీపీ కార్యాలయాన్ని పార్టీ నాయకులతో తలారి రంగయ్య



పరిశీలించారుఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ.వైసీపీ కార్యాలయంపై టీడీపీ గూండాలు దారుణంగా దాడి చేశారు. ఈ దాడికి



పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు పోలీసులు తమ విధులను సరిగా నిర్వర్తించడం లేదు.వేణు రెడ్డి ఏం తప్పు మాట్లాడారో చెప్పండి? అని ప్రశ్నించారు.హిందూపురం సమన్వయకర్త దీపిక, వేణురెడ్డి, నాయకులకు కార్యకర్తలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, కళ్యాణదుర్గం రూరల్, బ్రహ్మసముద్రం మండలాల కన్వీనర్లు గోళ్ళ సూరి, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షులు బొమ్మయ్య, యువజన విభాగమ అధ్యక్షులు తలారి చరణ్, మునిసిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్టు మురళి, వికలాంగుల విభాగం అధ్యక్షులు పాతలింగ, బీసీ సెల్ మండల అధ్యక్షులు మంజు, మోహన్, బ్రహ్మసముద్రం మండల ఉపాధ్యక్షులు కొండాపురం రాము,మల్లి,యూత్ వింగ్ మండల అధ్యక్షులు పులికల్లు మల్లివిద్యార్థి విభాగం నాయకులు షేక్షావలి, వైసీపీ నాయకులు చిరంజీవి, వంశీ, రాముతదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడికి ఘన నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు...



గోవిందు నవంబర్ 16:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జనార్ధన్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందగా విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆయన భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హరినాథ్ రెడ్డి,గుర్నాథ్ రెడ్డి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్తి,భాస్కర్ రెడ్డి, మాదిరెడ్డి, బి.కే. చంద్రశేఖర్ శెట్టి,రంగనాథ్ శెట్టి, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై బైఠాయించిన ఉషాశ్రీ చరణ్..

**శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పోలీసులకు మధ్య వాగ్వాదం..**



వైసీపీ శ్రేణులకు భరోసా కల్పించే బాధ్యత మాకు లేదా అంటూ ఉషశ్రీ చరణ్ ఫైర్..మమ్మల్ని అడ్డుకోవడం దుర్మార్గం అంటూ, పోలీసుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు.



## స్టేట్ ఇరిగేషన్ జనసేన డైరెక్టర్ గా నియమితులైన పత్తి చంద్రశేఖర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కళ్యాణదుర్గం జనసేన నేతలు!!



స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కళ్యాణదుర్గం జనసేన నాయకులు

గోవిందు నవంబర్ 16స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ గా పుట్టపర్తి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ నియమితులైన సందర్భంగా సన్మాన కార్యక్రమంలో భాగంగా.ప్రత్యేక ఆహ్వానం మేరకు స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ గా నియమితులైన జనసేన అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ ని కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన నేతలు స్వయంగా కలిసి శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఈనెల 18,19 రెండు రోజులు పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా 100 సంవత్సరాల జయంతి సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన గురించి ప్రత్యేకంగా చర్చించడం జరిగింది.అనంతరం స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం జనసేన పార్టీ తరపున ఇంచార్జ్ బాల్యం రాజేష్ ,కళ్యాణదుర్గం జనసేన సీనియర్ నేతలు గంగరాజు, వి.హెచ్.రాయుడు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం.

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్**



అనంతపురం మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.నేడు అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటపుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిర్లక్ష్యానికి నిదర్శనంగా వినాయక నగర్ 3 వ సచివాలయం.

**నెలల తరబడి సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన దక్కని ఊరట.**

**ఉద్యోగంలో సచివాలయ సిబ్బంది ఊహలు ఆకాశం ఎత్తు..కానీ పనిలో పురోగతి నిల్.**



అనంతపురం అనంతపురం నగర్ పాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్ వినాయక నగర్ మూడవ సచివాలయంలో చిన్న పని చేసుకోవాలన్నా వారి పాదరక్షకలు అరిగిపోయేంత పని అవుతుందని ప్రజలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో ఒక్కొక్క ఉద్యోగి ఒక్కొక్క తరహా వైఖరితో విమర్శలు నిలుస్తున్నారు. పేరుకే వీరు సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు, వీరు చూపించే హోదా మీరు ప్రవర్తించే తీరు ప్రజలను అమాంతం భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తీరా ఇదేమిటని ప్రశ్నిస్తే మేము చేసేదే లేదు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని అవాకలో చవాకులు పేలుతుంటారు. ఉదాహరణకు వివాహమై భర్త రేషన్ కార్డులో భార్య జత కావాలంటే వేరే సచివాలయానికి తిరిగిన సమయం సుమారు 3 నెలలు గడిచిన కనీసం పురోగతి లేదు. చివరికి అర్జీదారులు కోరింది ఒకటైతే వీరు చేసింది మాత్రం మరొకటి. వీరు చేసింది ఏం లేకున్నా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రేషన్ కార్డు ఈ కేవైసీ ఓటిపి ద్వారా చేసుకొనే వెసులుబాటును తీసుకువచ్చినా, మీరు మాత్రం వేలిముద్ర వేసుకుంటేనే మంచిదని ఉచిత సలహాలను ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వీరి నిర్లక్ష్యానికి ఆగ్రహులైన వారు ఫిర్యాదులకు సైతం సిద్ధపడ్డారు.

## పట్టపగలే అక్రమ ఇసుక రవాణా.. చోద్యం చూస్తున్న అధికారులు..

దేవరకద్ర నంబరు మండల పరిధిలోని వెంకటయ్య పల్లె గ్రామంలో అక్రమంగా ఫిల్టర్ ఇసుక





రవాణా రవాణా కొనసాగుతున్నది. ప్రతిరోజు ఇసుక జరుగుతున్న కూడా అధికారం మాత్రం చోద్యం చూస్తున్నారు. ప్రతిరోజు ఫిల్టర్ ఇసుక రవాణ జరుగుతున్న కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఫిల్టర్ ఇసుక రమణ గా ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఫిల్టర్ ఇసుక రవాణా జరగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎన్టీఆర్ నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి కూన సోదరుల అభినందన

**కూన శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అసోసియేషన్ సభ్యులకు సన్మానం**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్, ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అసోసియేషన్ సభ్యులను ఆయన శాలువాలతో సత్కరించి, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అడ్వైజర్ పి. అంజన్ గౌడ్, అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు మిర్జా అజ్మాత్ బైగ్, వీరేష్ గౌడ్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ రజాక్, జాయింట్ సెక్రటరీలు లక్ష్మణ్ గౌడ్, షబ్బీరుద్దీన్, శ్రీనివాస్ గుప్తా, సయ్యద్ బారి, ట్రెజరర్ శ్రీనివాస్ గౌడ్, సల్మాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కెకె ఏం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన సర్ఫారాజ్ అహ్మద్, మొహమ్మద్ థౌసిఫ్ అహ్మద్, కాపు స్వరూప గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఆదివారం రెండు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులను కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తోఫిక్, మధు, బాబు, జబ్బార్, ఎండి ఆసిఫ్, షబ్బీర్, అంజద్ ఖాన్, మరియు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా టీఎస్ జేయు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.




జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆదేశాలతో టిఎస్జేయూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా. పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి ఆకుల హనుమాండ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమాండ్లు మాట్లాడుతూ.... తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న జర్నలిస్టుగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించి పాత్రికేయుల సమస్యలపై పోరాడడం జరిగిందని అన్నారు. తమ పార్టీ పక్షాన రానున్న కాలంలో జర్నలిస్టులకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి అనేక రాయితీలు కల్పించడం జరుగుతుందని , ప్రభుత్వ ఆదరణ లేక జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని వ్యవస్థ పై పూర్తి పరిజ్ఞానం ఉన్న తీన్మార్ మల్లన్న జర్నలిస్టులకు న్యాయం చేయగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దీకొండ మురళి, మల్లారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మెన శ్రీహరి, జెంజరి గంగాధర్, గట్ల శ్రీనివాస్ వివిధ సంఘాల నాయకులు ఎలిశెట్టి గంగారెడ్డి, నల్ల శ్యాం, ఎస్ రాజయ్య, గజ్జెల రాజు, సుంకర పల్లి అశోక్, బ్లడ్ బ్యాంకు మెడికల్ అధికారి డాక్టర్ గీతిక, టెక్నికల్ స్టాఫ్ సి హెచ్ రాజేందర్, వేణుగోపాల్, నర్సింగ్ అధికారులు ఈ.దివ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థులకు గృహ సంక్షేమ అధికారి గోడిసెల పెద్దలు అధ్వర్యంలో బ్లాంకెట్.కార్పెట్ పంపిణీ



ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో గల ప్రభుత్వ యస్సి బాలుర వసతి గృహం లో గల 70మంది విద్యార్థులకు ఈరోజు ప్రభుత్వం అందించిన దుప్పట్లును వసతి గృహ సంక్షేమ అధికారి గోడిసేల పెద్దులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు నోటుబుక్స్, 4జతల యూనిఫామ్స్, 2జతల షూస్, బ్లాంకెట్, కార్పెట్ అందించిదని అలాగే వసతి గృహ విద్యార్థుల స్నానము చేయుటకు వేడినీటి సౌకర్యం, మంచినీటి కోసం వాటర్ ప్యూరిఫైర్, కిటికీలకు దోమ తెరలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు

## నార్పల రైతు సేవా సహకార సంఘం జెండా ఆవిష్కరణ :




నార్పల: నార్పల రైతు సేవా సహకార సంఘ కార్యాలయం లో ఆదివారం 72 వ అఖిల భారత సహకార సొసైటీ వారోత్సవాలలో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని రైతులతో కలసి ఘనంగా నిర్వహించారు . సింగల్ విండో చేర్మెన్ యన్ . ఉమా మహేశ్వర నాయుడు ,కమిటీ సభ్యులు యన్ .కుళ్లాయిరెడ్డి ,గంజికుంట రామకృష్ణలతో కలసి జెండా ఎగరవేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తారీకు వరకు సహకార వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సొసైటీ ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు రుణాలు ఇతర సౌకర్యాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందిస్తామని తెలిపారు . భవిష్యత్తులో మరిన్ని సేవలు రైతులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నార్పల సొసైటీ మానిటరింగ్ అధికారి ఇస్మాయిల్,తుపాకుల భాస్కర్, పొన్నతోట రామయ్య,షైక్ రహంతుల్లా, అశోక్, సొసైటీ సీఈవో యం .తారకరెడ్డి ,సిబ్బంది బాబయ్య ,ఆదిరెడ్డి,ప్రశాంతి మరియు మండల రైతులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి నిదర్శనంగా వినాయక నగర్ 3 వ సచివాలయం.

నెలల తరబడి సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన దక్కని ఊరట.

ఉద్యోగంలో సచివాలయ సిబ్బంది ఊహలు ఆకాశం ఎత్తు..కానీ పనిలో పురోగతి నిల్.



అనంతపురంఅనంతపురం నగర్ పాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్ వినాయక నగర్ మూడవ సచివాలయంలో చిన్న పని చేసుకోవాలన్నా వారి పాదరక్షకలు అరిగిపోయేంత పని అవుతుందని ప్రజలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో ఒక్కొక్క ఉద్యోగి ఒక్కొక్క తరహా వైఖరితో విమర్శలు నిలుస్తున్నారు. పేరుకే వీరు సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు, వీరు చూపించే హొదా మీరు ప్రవర్తించే తీరు ప్రజలను అమాంతం భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తీరా ఇదేమిటని ప్రశ్నిస్తే మేము చేసేదే లేదు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని అవాకలో చవాకులు పేలుతుంటారు. ఉదాహరణకు వివాహమై భర్త రేషన్ కార్డులో భార్య జత కావాలంటే వీరి సచివాలయానికి తిరిగిన సమయం సుమారు 3 నెలలు గడిచిన కనీసం పురోగతి లేదు. చివరికి అర్జీదారులు కోరింది ఒకటైతే వీరు చేసింది మాత్రం మరొకటి. వీరు చేసింది ఏం లేకున్నా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రేషన్ కార్డు ఈ కేవైసీ ఓటిపి ద్వారా చేసుకొనే వెసులుబాటును తీసుకువచ్చినా, మీరు మాత్రం వేలిముద్ర వేసుకుంటేనే మంచిదని ఉచిత సలహాలను ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వీరి నిర్లక్ష్యానికి ఆగ్రహులైన వారు ఫిర్యాదులకు సైతం సిద్ధపడ్డారు.

## : జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం

## -డబ్ల్యూ జే ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్.



కరీంనగర్ జిల్లా :తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు.కరీంనగర్ జిల్లాలో సప్తగిరి కాలనీ ఎస్సారార్ ఫంక్షన్ హాల్ లో డబ్ల్యూజేఐ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు.బి.ఎం.ఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డబ్ల్యూ.జే.ఐ జిల్లా అధ్యక్షులుగా దారం జగన్నాథరెడ్డి(భారత శక్తి),ఉపాధ్యక్షులుగా మొగురం రమేష్, (తెలంగాణ తేజ ఎడిటర్),నర్సరీ కేదార్(ప్రజాస్థానం దినపత్రిక),ప్రధాన కార్యదర్శిగా గుడాల శ్రీనివాస్ (దిశ),మహిళ కార్యదర్శులుగా వేముల సుమ (బతుకమ్మ టీవీ) లావణ్య,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రవీందర్ ( ప్రజాసాక్షి),జి రమేష్ (బీఆర్ కె న్యూస్),సంయుక్త కార్యదర్శులుగా బూర్ల వెంకటేష్ (మన ప్రగతి),కీసర సదానంద్(మన తెలంగాణ),డి.ఎస్.ప్రసాద్ (ఎడిటర్ తెలంగాణ న్యూస్),కోశాధికారిగా చిటుమల్ల మహేందర్,కార్యవర్గ సభ్యులుగా కృష్ణ హరి (తెలుగుప్రభ),చింతం వెంకటేష్ (నవ జ్యోతి),అనుగు శ్రీనివాసరెడ్డి,జి.రామకృష్ణ (విజయక్రాంతి),కంది శ్రీనివాసరెడ్డి (వార్త),పి.సంతోష్ గౌడ్ (ఆంధ్రప్రభ),జాలి నరేష్,కస్తూరి ప్రభాకర్ (డెస్క్),ఆకుల సంజీవరావు,గంగం రాజు (వుదయం), కే రవీంద్ర చారి (జనత),ఎండి రహీముద్దీన్ (స్కై లైన్),కే.కుమార్ (జనం న్యూస్) లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల సాధనే లక్ష్యంగా డబ్ల్యూజేఐ పని చేస్తుందన్నారు.జాతీయ స్థాయిలో 17 రాష్ట్రాలలో కార్యకలపాలు కొనసాగిస్తున్న డబ్ల్యూజేఐ తెలంగాణలో బలమైన శక్తిగా రూపుదిద్దుకుంటోందన్నారు.క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నదన్నారు.కొన్ని యాజమాన్యాలు జర్నలిస్టులకు వేతనాలు ఇవ్వడం లేదన్న విషయంపై లేబర్ కమిషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఓ వైపున యూనియన్ నిర్మాణం కోసం కృషి చేస్తూనే మరో వైపున జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేస్తున్న ఘనత డబ్ల్యూజేఐకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, అనిల్ దేశాయ్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కార్యవర్గ సభ్యుడు టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు డి ఇద్దరికీ గాయాలు.




కరీంనగర్ జిల్లా శంకరపట్నం శంకరపట్నం మండలం ఆముదాల పల్లి కి చెందిన కందుల రాజు 26 ఆముదాల పల్లి నుండి తిమ్మాపూర్ పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో తాడికల్ బస్టాండ్ దగ్గర తాడికల్ కు చెందిన అన్వర్ పాషా 53 రోడ్డు క్రాస్ చేస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో రాజుకు ఎడమ కాలు విరిగింది. మరియు అన్వర్ పాషా కు డి కాలుకు దెబ్బ తగిలింది. అది చూసిన స్థానికులు 108 కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి క్షతగాత్రుల్ని అంబులెన్స్ లోనికి తీసుకుని ప్రతిమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

## పాత్రికేయులకు ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు



కరీంనగర్ జిల్లా,శంకరపట్నం, :ప్రతి సంవత్సరం నవంబర్ 16న జరుపుకునే జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పాత్రికేయ మిత్రులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖ వ్యాపారి, సామాజికవేత్త ఎం. శ్రీనివాస్ కుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1956లో జరిగిన భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫారసుల మేరకు 1966 నవంబర్ 16న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటైందని, అప్పటి నుంచి ఈ రోజును పత్రికా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.నిజాన్ని నిర్భయంగా, నిస్వార్థంగా ప్రజల ముందుకు తీసుకువచ్చే పాత్రికేయులు సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రజలు%-%ప్రభుత్వం మధ్య వారధిగా నిలిచి ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కారం దిశగా నడిపించే పాత్రికేయుల సేవలు అపారమని అన్నారు.అనేక ఒత్తిళ్లు, సవాళ్లు ఎదుర్కొంటూ వృత్తి ధర్మాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగుతున్న పాత్రికేయ మిత్రులందరికీ మరోసారి జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మాకు న్యాయం చేయాలంటే మీకేంత మాకేంతా...?

వాంకిడి రెవెన్యూ అధికారుల మర్మం ఏమిటో

వాంకిడి తహసీల్దార్ కార్యాలయం ఎదుట భూ బాధితుల గోడు వర్ణనాతీతం

ఐదు లక్షల రూపాయలతో అక్రమపట్టా చేశారని బాధితుల ఆరోపణ

కొలిక్కిరాని...ఖమనా అక్రమ పట్టా భూ కబ్జా కథనం

బాధితులు కార్యాలయానికి వస్తే పోలీసులు ఎందుకు కార్యాలయం ఆవరణలో

అస్సలు ఎవరి ఎమ్మార్వో కవిత...?

రియాజ్ ఆలీ తర్వాత...

ఎమ్మార్వోగా వాంకిడి తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో అర్థం కానిశైలీ

సామాన్యులకు, మీడియాకు కనీసం కుర్చీ సైతం సదుపాయం ఉండదేందుకు

న్యాయం చేయకపోతే! కార్యాలయంలోనే మందుతాగి చనిపోతాం



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి దుర్గం శరత్ చంద్ర కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం కేంద్రంలో ఖమనా గ్రామానికి చెందిన భూ బాధితుల గోషా రోజురోజుకు పెరుగుతుంది.న్యాయం కోసం చంటి పిల్లలను పట్టుకుని కార్యాలయం చుట్టుపక్కల న్యాయం కోసం తిరుగుతున్నారు. భూమి వేరే వారికి అక్రమంగా పట్టా అయిందని ఇదివరకు ఒక రోజు కార్యాలయంలో ఆందోళన చేపట్టిన బాధితులను ఎమ్మార్వో కవిత న్యాయం చేస్తానని అనడంతో అదేరోజు వెనుదిరిగామన్నారు.గత నెల 15 తారికు గ్రీవిన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు.కలెక్టర్ స్పందించిన ఏమ్మార్వోకి ఫిర్యాదు చేయండి అంటే ఆ ఫిర్యాదు ను ఏమ్మార్వో కవితకు ఇచ్చామన్నారు. ఎమ్మార్వో కవిత రెండురోజుల్లో న్యాయం చేస్తామని నమ్మించి ఇప్పుడు స్పందించడం లేదని కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.అక్రమంగా పట్టా చేయకండని ఫిర్యాదు చేస్తే అదే నెలలో 22 తారికు వేరే వారికి పట్టా చేశారని వాపోయారు. ఇక రోజులు కాలయాపన చేయడంతో బాధితులు భూమి ఇక చేతికి రాదని మరోమారు ఆందోళన వ్యక్తం బాట పట్టారు.. ఖమనా శివారులోని సర్వే నంబర్ 285లోని లోబడే విమల భూమిని అక్రమంగా వేరేవారికి పట్టా చేసిన గత ఎమ్మార్వో మధుకర్ ను సస్పెండ్ చేయాలని బాధితులు, ఖమనా మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ డిమాండ్ చేశారు.పట్టా చేసిన ఎమ్మార్వో నేను తప్పు చేశానని ఒప్పుకున్నట్లు రాసి ఇచ్చానన్నారు. డీఎస్ పెండింగులో ఉండగా పట్టా చేశారని ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మార్వో కవిత, రెండు రోజుల్లో తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన అమలు చేయడం లేదంటూ కార్యాలయం ముందు బాధితులతో చంటి బిడ్డలతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అయితే ఎమ్మార్వో కవిత బాధితులను చూసినట్టుగా దర్జాగా వారి ముందే తనకేమీ తెలియనట్టుగా కారులో వెల్లుపోవడం స్థానికులను కలచివేసింది. బాధితులు తీవ్రస్థాయిలో మండి పడటంతో కానిస్టేబుల్స్ సైతం అక్కడే ఉండటం గమనార్హం. తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు తలుపులు మూసి రహస్య చర్చలు జరుపుతున్నారని భూ బాధితులు విమల, ఇద్రే ప్రవీణ్ ఆరోపించారు. భూమి ఆక్రమణకు గురైందని కార్యాలయానికి వచ్చిన తమను అధికారులు లోపలికి రానివ్వకుండా తలుపులు మూశారని వారు వాపోయారు. న్యాయం చేయమని ప్రాధేయపడిన వేడుకున్న కనికరించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఐదు లక్షల రూపాయలను లంచం తిని అక్రమంగా దొంగ పట్టా చేసారని ఆరోపించారు. కార్యాలయం తలుపులు మూయడంతో బాధితులు మీడియాకు సమాచారం ఇవ్వగానే అధికారులు కార్యాలయం తలుపులు యధావిధిగా తెరిచారని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.తమకు న్యాయం జరగకపోతే కార్యాలయంలో మందు తాగి చపోతామని తెలిపారు. తమ భూమిని తమకు పట్టా చేసి ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారం పై ఏమ్మార్వోని మీడియా సంప్రదించగ ఆ చెప్పండి ఏంటి అది అలా అయింది ఇలా అయింది అంటూ నిల్చో బెట్టే మాట్లాడుతారు.. ఇక వెళ్ళండి ఏమైనా రాసుకోండి అంటూ ఆమె పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో స్థానికంగా మండలం తీవ్ర ఎమ్మార్వో కవిత వివాదాస్పదంగా ఎమ్మార్వో చర్చనీయాంశంగా మారుతున్నారు.దీనిపై బాధితులు న్యాయం జరుగుతుందా లేదా అనేది స్పష్టత రాకుంది. ఎమ్మార్వో కవిత మీడియా ముందుకు అయితే వస్తారో రారో అనేది తెలియరాకుంది.బాధితులు అడుగులు, ఎమ్మార్వో ఈ ఘటన పై ఎవరికి అంతుచిక్కని రహస్యంగానే కథనం కొనసాగుతుందని తెలుస్తుంది. స్పష్టత రావాలంటే ఎమ్మార్వో కవిత మీడియా ముందుకు రావాలి బాధితులకు జరిగిన అన్యాయాన్ని వివరించి న్యాయం చేస్తామని హామీ ఇస్తే గాని కొలిక్కిరాని కథగా ఈ భూ కబ్జా అక్రమ పట్టా కథనం తెలియాల్సి ఉంది.కాగ మండలంలోని ప్రజలు ఎమ్మార్వో రియాజ్ ఆలీ తర్వాత



ఎమ్మార్వో కవిత వాంకిడి తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నూతన ఎమ్మార్వో ప్రజలకు అస్సలు అర్థంకానీ శైలీగా మారుతున్నారని ప్రజలు అనుకుంటున్నారు.ఇదివరకు ఎంతమంది తహసీల్దార్లు వచ్చిన అక్కడ కూర్చోని ఏమ్మార్వోకి సమస్యలు చెప్పుకోవడానికి సదుపాయం ఉండేది ఇప్పుడు ఈమె వచ్చిన నుంచి అక్కడ కూర్చోని చెప్పడానికి కనీసం కుర్చీలు కరువని మండల ప్రజలు కార్యాలయానికి వచ్చే బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ప్రజల బాగోగులు కష్టసుఖాలను తెలుసుకుని పైస్థాయి అధికారులు చేరవేయడం పరిష్కరించడం లాంటివి చేస్తారు. అస్సలు అక్కడ కూర్చోడానికి కనీసం కుర్చీలు ప్రజలు లేనప్పుడు ఇక సమస్యలు ఎం తీరుతాయని ప్రజల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కనీసం మీడియాకు, సామాన్య జనులకు జవాబుదారీతనంగా నిలిచే అధికారులు ఏమిపట్టనట్టుగా నిర్లక్ష్యంగా ప్రవర్తించడం ఏంటని తెలియని ప్రశ్నగా మారింది. కుర్చీ అయితే లేదు... అక్కడ న్యాయం కూడా లేదా అంటున్నారు.భూ బాధితులు ఈ సమస్య ఘటనపై పైస్థాయి అధికారులు ఏవిధంగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటారనేది వేచిచూడాల్సిందే.

## యువ నాయకుడు వర్త్య బాబు నాయక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించిన లలిత హాస్పిటల్



శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల తాండ గ్రామంలో శంకర్‌పల్లి లలిత హాస్పిటల్ వారు, గ్రామ యువ నాయకుడు వర్త్య బాబు నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం. మండల పరిధిలోని మోకిలా తాండలో ఆదివారం నాడు వర్త్య బాబు నాయక్ ఆధ్వర్యంలోలలిత హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు నాయక్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అందులో భాగంగానే ఆదివారం శంకర్ పల్లి లలిత హాస్పిటల్ వారు తమ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించాలని, తెలుపగ వారు స్వచ్ఛందంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారని తెలిపారు. అందులో భాగంగా గ్రామస్తులు 102 మందికి గ్రామ ప్రజలకు వైద్యం అందించారని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కాళ్ల నొప్పులు, వివిధ రక్త పరీక్షలు, మరియు బిపి మొదలగు పరీక్షలు ఉచితంగా వైద్యం చేయించుకున్నారు. రోగులకు మందు గోలీలు కూడా ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో లలిత హాస్పిటల్ డాక్టర్. జగదీశ్వర్, డాక్టర్ వినోద్, ప్రశాంత్, హాస్పిటల్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛందంగా మోకిలా తాండకు విచ్చేసి ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన లలిత హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## మధిర ప్రెస్ క్లబ్ లో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు...

పత్రికా స్వేచ్ఛను కాపాడండి: ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు జీవి, అరుణ్...

సీనియర్ జర్నలిస్టులు జీవి,నాల్ల శ్రీనివాసరావు, కాకరపర్తి శ్రీనివాస్ రావు ఘనంగా సన్మానం...

:జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు



నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జాతీయ పత్రిక దినోత్సవం కార్యక్రమాన్ని మధిర ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్ మాట్లాడుతూ భారతదేశంలో మొదటిసారిగా 1966లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటు జరిగిందని సమాజంలోని ఫోర్త్ ఎస్టేట్ అయినా పత్రికలకు స్వేచ్ఛ ఉన్నప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని




ఆ దిశగా ప్రతి ఒక్కరు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని అధికారులు ప్రజాప్రతినిధులు పత్రికలకు స్వేచ్ఛని ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సూచించారు. అనంతరం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మధిరలో గత కొంతకాలంగా సీనియర్ జర్నలిస్టులుగా పని చేస్తున్న జీవి, నాళ్ళ శ్రీనివాసరావు, కాకరపర్తి శ్రీనివాసరావు ల ను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షు వంగూరి గోపి, ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయ కార్యదర్శులు బాణాల శంకరాచారి కార్యవర్గ సభ్యులు కొంగల విజయ్, మోహన్ రావు, విజయ భాస్కర్, బట్ట గోవిందరాజు విజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంత ఇంటి కల నెరవేరుతుంది..

రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..



:రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలతో పాటు పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరుతుందని రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు, ఆదివారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11,22,23 వ వార్డుల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సత్తుపల్లి పట్టణం, 11 వ వార్డ్, వెంగళరావు నగర్ కాలనీ లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు షేక్ షాక్తర్ బీ నేతాజీ రోడ్ లో పాండే



సత్యవతి-ఈశ్వర చారి, శ్రీనివాస టాకీస్ రోడ్ లో కొవ్వూరు వెంకటేశ్వరరావు -విజయలక్ష్మి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల తో కలిసి గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, లబ్ధిదారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై అందుతున్న విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, కమల్ పాషా, సుబ్బారెడ్డి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, కంటే నాగలక్ష్మి, మాజీ కౌన్సిలర్స్, మహిళా, యూత్ నాయకులు, సత్తుపల్లి పట్టణం, మండలం, కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు...

## గ్రామపంచాయతీల అవినీతి ఎంబి రికార్డులను ఎవరింటి కాడ దాచిపెడుతున్నారు




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఉన్న కొన్ని మండలంలోని గ్రామ పంచాయతీలలో పనులు చేయకున్న కూడా పనులు చేసినట్లు తీర్మానాలు రాసుకుని రిజిస్టర్లు మరియు వాటికి సంబంధించిన పూర్తి ఎంబి రికార్డులను అవినీతికి పాల్పడ్డ పంచాయతీరాజ్ ఆఫీస్ అధికారులు మరియు మండల ప్రజా పరిషత్ అధికారులు కార్యదర్శులు ఆ రికార్డులను ఏడ దాచి పెట్టినారొ అనె అనుమానం ఉన్న ప్రజలు ప్రశ్నిస్తున్నారు మా గ్రామ పంచాయతీలలో వచ్చిన నిధులను ఏడ సక్రమంగా ఖర్చుపెట్టినారొ అని ప్రశ్నిస్తున్న బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్న అవినీతికి పాల్పడ్డ అధికారులు అవినీతికి పాల్పడితే షుగర్ వస్తుంది బిపి పెరుగుతుంది అని అవినీతికి పాల్పడిన అధికారులె ప్రజలతోని గుస గుసలుగా మాట్లాడుకుంటున్నారు ఇప్పటికైనా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధికారులు వాళ్లకు ముడుపులు ముట్టకుంటే సంబంధిత అవినీతికి పాల్పడుతు ఆర్టిఐ దరఖాస్తుదారులు తప్పుడు సమాచారం ఇస్తూ గ్రామపంచాయతీలలో ఉన్న ఎంబి రికార్డులను మాయం చేస్తున్న సంబంధిత పంచాయతీరాజ్ ఆఫీస్ అధికారులపై కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ అధికారి స్పందించి అవినీతికి పాల్పడిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కొన్ని గ్రామాలకు చెందిన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు గ్రామ పంచాయతీ ఆఫీసులలో ఉన్న ఎంబి రికార్డుల తనిఖీ కొరకు అనుమతి కోరి సంబంధిత ఎంబి రికార్డులను తనిఖీ చేయడానికి వెళ్తే ఆ ఆఫీస్ లోని అవినీతికి పాల్పడ్డా అధికారులు ఆ ఎంబి రికార్డులను మాయం చేస్తున్నారు అనే ఆరోపణలు చాలా ఉన్నాయి ఇలాంటి విషయాలపై నీతి నిజాయితీగా పనిచేసే జిల్లా కలెక్టర్ అధికారి స్పందించి ఆలస్యం చేయకుండా అవినీతికి పాల్పడుతున్న అధికారులను సస్పెండ్ చేయాలని వేడుకుంటున్న గ్రామాలు డెవలప్మెంట్ కాని ప్రజలు

## నూతన గృహప్రవేశ శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### కేశంపేట మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి సోదరుని నూతన గృహప్రవేశం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి సోదరుడు సుదర్శన్ రెడ్డి నూతన గృహప్రవేశ శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డికి మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు,లేమామిడి మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్,బీఆర్ఎస్ నాయకులు గోగు వెంకట్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల భోజనాలు వద్దు జన భోజనాలే ముద్దు

### కావడిగుండ్లలో వనభోజనాలు



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : కార్తీక మాసం వన సమారాధన లో భాగంగా కుల భోజనాలు చేస్తున్న ఈ రోజుల్లో కుల మత భోజనాలు వద్దు జన భోజనాలే ముద్దంటూ కావడి గుండ్ల గ్రామస్తులందరూ కలిసి కులమతాలకు ఆతీతంగా కావడి గుండ్ల అటవీ ప్రాంతంలో వనభోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామస్తులంతా కలిసి ఐకమత్యంగా



కులమతాలకు అతీతంగా స్నేహపూర్వక వాతావరణంలో వన భోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీనివల్ల గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని, ఎన్ని రకాల కులాల వాళ్ళు నివసించిప్పటికీ అందరం ఏకతాటిపై నిలబడతామని ఊరి సమస్యల విషయంలో ఇదే ధోరణి అవలంభిస్తున్నామని తెలిపారు. మానవుడు ఖండాంతరాలకు వెళ్లి వస్తున్న ఈ రోజుల్లో టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ పరిస్థితుల్లో కులమతాల దొరణి ని వదిలిపెట్టి కులమతాలకు అతీతంగా స్నేహపూర్వక వాతావరణంలో ప్రజలందరూ జీవించాలని వారు కోరారు. ఈ సందర్భంగా గుబ్బల సత్తిబాబు ఆధ్వర్యంలో పెద్దలు పిల్లలు అందరూ కలిసి అనేక రకాల ఆటలు పాటలతో ఉల్లాసంగా గడిపారు. ఆటలలో గెలుపొందిన పెద్దలకు పిల్లలకు గ్రామ పెద్దల చే బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కంగాల కల్లయ్య, పాండురాజు, మోహన రావు, ప్రసాదు, రాంబాబు, గోవిందు మాస్టారు, నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ భూలక్ష్మి, మాజీ ఎంపీటీసి వాసం బుచ్చిరాజు, ముత్యాలరావు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చదరంగం భవ్యశ్రీకి ఐఎఫ్ఎల్ ఘన సన్మానం







అశ్వారావుపేట : లోకల్ గైడ్ :పట్టణానికి చెందిన కేశిబోయిన వీరాంజనేయులు రమాదేవి దంపతుల కుమార్తె భవ్యశ్రీ లక్ష్మి చదరంగంలో ప్రతిభ కనబరచి నేషనల్ స్థాయికి ఎంపికైన సందర్భంగా ఐఎఫ్ఎల్ సంస్థ ఘన సన్మానం నిర్వహించింది. సంస్థ తరపున పదివేల రూపాయల నగదు పారితోషికంగా అందజేశారు. భవ్యశ్రీ విజయంపై సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బొమ్మగాని బాలకృష్ణ మాట్లాడుతూ, ప్రాంతీయ యువతకు ప్రేరణగా నిలుస్తుందని అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఎస్కె అబ్దుల్ రెహ్మాన్ బాబా, సయ్యద్ మహబూబ్, ఎస్కె పాషా, అత్తిలి వీరబాబు, ఎస్కె ఇక్బాల్, జొన్నలగడ్డ కాంతారావు, ఎస్కె ఖలీల్ భాష, రవికుమార్, జీ వరలక్ష్మి పాల్గొన్నారు. భవ్యశ్రీ విజయంపై వారు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## రాజశేఖర్ కుటుంబానికి మాల మహానాడు అండగా ఉంటుంది న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం!"

### హత్య చేసిన నిందితులపైన చట్టపరమైన చర్యలు తీసుకోండి మాల మహానాడు డిమాండ్!

### మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మహేష్ మాల



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఎల్లంపల్లి గ్రామంలో జరిగిన దారుణ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. "కుల దురహంకారంతో నిర్దోషి ఎర్ర రాజశేఖర్ (28)ను అపహరించి, గుత్తలు కట్టేసి, నవాబ్‌పేట అడవుల్లో సజీవంగా కాల్చి చంపిన ఘాతుక గ్యాంగ్‌కు కనిపించే శిక్ష ఇవ్వాలి. బహిరంగంగా కాల్చి చంపితేనే సమాజంలో న్యాయ భయం పుడుతుంది" ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై ఆయన మాట్లాడుతూ తమ్ముడు చంద్రశేఖర్ ప్రేమ వివాహం కారణంగా అమ్మాయి తండ్రి కావలి వెంకటేశ్ నేతృత్వంలోని గ్యాంగ్ రాత్రి 11 గంటల సమయంలో రాజశేఖర్‌ను ఇంటి ముందు నుంచి అపహరించి, శివారు ప్రాంతంలో కట్టేసి, అడవుల్లో కాల్చి చంపినట్టు తెలిపారు. "ఇది ప్రేమకేసు కాదు, కుల నరమేధం! ప్రత్యక్ష సంబంధం లేని నిర్దోషిని టార్గెట్ చేసి చంపారు" అని మండిపడ్డారు.నిందితులపై వెంటనే పీడీ యాక్ట్ పెట్టాలి.

## స్వర్గీయ అందెశ్రీ పేరిట పాట విడుదల....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక కాంటా ఏరియాలో కవి రచయిత తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత స్వర్గీయ అందెశ్రీ కి నివాళులర్పిస్తు సుధమల్ల వెంకన్న రచించిన పాటను సుధమల్ల క్రియేషన్స్ యూ ట్యూబ్ ఛానల్ ద్వారా సుధమల్ల వెంకట్ రచయిత ఆధ్వర్యంలో ఆదివారం విడుదల చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ అమురాజుల రాజేశ్వర్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమాన్ని ఉవ్వెత్తిన ఎగిసి పడేలా ఎన్నో అద్భుతమైన పాటలను రచించి ఉద్యమాన్ని ముందుకు సాగించిన అందెశ్రీ చిరస్మరణీయుడని అన్నారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ జె కె ఎస్ పట్టణ అధ్యక్షుడు దినేష్ కుమార్,సరగడ సంపత్ రెడ్డి,సీనియర్ కళాకారులు తోగరి శ్రీనివాస్,బొంకూరి రాంచందర్,మిట్టపల్లి మల్లేష్,పోతర్ల లింగయ్య,ఆరేపల్లి ఆనంద్,ఇనుముల రాయమల్లు,భీమ్ కుమార్,బొంకూరి రవి కుమార్,జిడిఆర్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట విరుద్ధం సుబేదారి పోలీస్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ కమిషనరేట్ ు సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రోజున సాయంత్రం సుబేదారి పోలీస్ ఇన్స్పెక్టర్ తమ సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట విరుద్ధమని, అలాగే పాన్ షాపులు, కిరాణా షాపుల్లో ప్రభుత్వం నిషేధించిన గుట్కా, కైని వంటి పదార్థాలను విక్రయించడం, వినియోగించడం నేరమని స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఇటువంటి నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, చట్టాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.అదనంగా, వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిని ఎవ్వరినీ ఉపేక్షించబోమని, అవసరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ ఎం రంజిత్ కుమార్ తెలిపారు.

## తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ..





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ కాంటా చౌరస్తాలో భవన నిర్మాణ కార్మికులకు,నిరుపేదలకు,కూలీలకు,ఆటో డ్రైవర్లకు,బాటసారులకు చిరు వ్యాపారస్తులకు తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు.దాత కట్కూరి పద్మావతి,శంకర్ ల షష్టిపూర్తి మహోత్సవం సందర్భంగా అల్పాహారం పంపిణీ చసినట్లు అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.దాతలు ముందుకు వచ్చి పుట్టినరోజులు,పెళ్లిరోజులు,పెద్దల జయంతి,వర్ధంతి లాంటి కార్యక్రమాల ద్వారా అల్పాహారం పంపిణీ చేయవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రత్నం రాజం,రంగ రామయ్య,కంటెవాడ నాగేష్ కుమార్,గెల్లి జయరాం యాదవ్,ముత్తె వెంకట్రాజం,గంట శ్రీనివాస్,గరిగె రాజ్ కుమార్,గరిగె వేణు మాధవ్,పుల్లూరి సత్యనారాయణ,కొయ్యాడ శంకర్ గౌడ్,భీమిని కనకయ్యగౌడ్,గ్గెని మల్లేష్,కందుల సత్తయ్య,మేదరవెని రాజేందర్,సుగుణాకర్,మహేందర్ రెడ్డి,కుంభ ఓదెలు,మోహన్ రావు,కన్యవేణి రాజేశం,తిప్ప రాజయ్య,నాగుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ కుడా చైర్మన్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16(లోకల్ గైడ్ న్యూస్):కుటుంబసమేతంగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ఆదివారం రోజున భద్రకాళి



అమ్మవారిని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీ ఎస్ పీ లో పడిగల వెంకటేశ్వర్లు చేరిక

### సర్వ సమానత్వం కోసం ఉద్యమిస్తున్న పార్టీ బీ ఎస్ పీ



చర్ల : లోకల్ గైడ్ : చర్ల మండల కేంద్రంలోని బీఎస్పీ పార్టీ మండల కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ హాజరై మాట్లాడారు. చర్ల నివాసి పడిగల వెంకటేశ్వర్లు బీఎస్పీ పార్టీలో చేరారని, కొండా చరణ్ పడిగల వెంకటేశ్వర్లుకి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పడిగల వెంకటేశ్వర్లు పార్టీలోకి రావడం ఎంతో శుభ పరిణామమని అన్నారు. వెంకటేశ్వర్లుకి పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. పడిగల వెంకటేశ్వర్లు బి ఎస్ పి లో చేరడం బహుజన చైతన్యానికి నిదర్శనమని, ఈ చేరిక బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనారిటీల ఐక్యతకు ఎంతగానో దోహదపడుతుందని, "సర్వజనహితాయ సర్వజన సుఖాయ" అనే నినాదంతో సమాజంలో ఎవరికి ఎంతో వారికి అంత వాటా దక్కాలనే నినాద లక్ష్యంతో వెంకటేశ్వర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే భద్రాచలం నియోజకవర్గం, బహుజన జాతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. సర్వ సమానత్వం కోసం పనిచేస్తున్న బీఎస్పీ నాయకత్వానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. చర్ల మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బీఎస్పీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో చెన్నం మోహన్, ఎస్ కే జహీరుద్దీన్ భాష, పార్టీ నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామం చేయడం వల్ల శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి లెజెండ్ ఫిట్నెస్ క్లబ్ ప్రారంభోత్సవం ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )నార్సింగ్ బండ్లగూడలోని లెజెండ్ ఫిట్నెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ రెడ్డి మాట్లాడుతూ జిమ్ చేయడం వల్ల శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని శారీరక ఆరోగ్యం,మానసిక ఒత్తిడి తగ్గింపు, ఆత్మవిశ్వాసం పెరగడం,దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం మరియు కండరాల బలోపేతం,బరువు నియంత్రణ మరియు మెరుగైన గుండె ఆరోగ్యం వంటి శారీరక ప్రయోజనాలకు దోహదం చేస్తాయని అన్నారు.ఈ సందర్భంగా లెజెండ్ ఫిట్నెస్ క్లబ్ యాజమాన్యం సూర్య కి శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు బీఆర్ఎస్ యువ నాయకులు శివాచారి,వంశీ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు రాజ్ భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఘన సన్మానం

### హైటీతో కూడిన ప్రత్యేక స్వాగత కార్యక్రమానికి

### సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరు



లోకల్ గైడ్ హైదరాబాద్ రాజ్ భవన్.: హైదరాబాద్ రాజ్ భవన్‌లో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ గారి సన్మానార్థం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారు నేడు ఘనమైన సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుక అనంతరం గవర్నర్ ప్రత్యేక హైటీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. దేశం యొక్క రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవిని అలంకరిస్తున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ తరపున అందించిన ఈ ఆతిథ్యం రాజ్ భవన్ శోభను మరింత పెంచింది.సాంప్రదాయ మరియు ఆధునికత



కలగలిసిన అందమైన వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్, ఉపరాష్ట్రపతిని స్వాగతించి, రాష్ట్ర ప్రజల తరపున వినమ్రాభివాదం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం అభివృద్ధి, పరిపాలన, కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై స్నేహపూర్వక చర్చలు కూడా జరిగాయని వర్గాలు తెలిపాయి. రాజ్ భవన్



అతిథి గృహంలో ఏర్పాటుచేసిన హైటీ వేదికలో సంప్రదాయ తెలంగాణ వంటకాల నుంచి ఆధునిక వంటకాల వరకు విభిన్న వంటకాలను అతిథులకు రుచిచూపించారు.ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అనేకమంది రాష్ట్ర మంత్రులు, ప్రధాన కార్యదర్శి మరియు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి పర్యటనను పురస్కరించుకుని రాష్ట్రం మొత్తం నుంచి పలువురు విశిష్ట అతిథులు కూడా రాజ్ భవన్‌కు తరలివచ్చారు.రాజ్ భవన్ చారిత్రాత్మక వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం, రాష్ట్ర ప్రోటోకాల్ ప్రతిష్టను ప్రతిబింబించడమే కాకుండా, కేంద్ర-రాష్ట్ర సంబంధాల అనుబంధానికి అద్దు తొలగించే వేదికగా నిలిచింది. దేశ శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నాయకులు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.
RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\